ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts

సంపుటి - 02 సంచిక -114 | పేజీలు - 08 | వెల - 03/- | మంగళవారం 5 ఆగస్టు 2025

# మద్యం ఆదాయమే కాదు...
# ఆరోగ్యం ముఖ్యం

## గత ప్రభుత్వంలో నాణ్యతలేని మద్యంతో ప్రజల ప్రాణాలు హరించారు.

## మద్యం పాలసీపై అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి,ఆగస్టు 4(రిపబ్లిక్ న్యూస్)** మద్యం పాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని... కానీ మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదని.. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపాడవచ్చని సీఎం అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొద్దని...ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైన అంశమనే విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని సీఎం గుర్తుచేశారు. పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారుమిగతాది 2లో...





# మరోమారు భారత్‌పై
# ట్రంప్ అక్కసు

## మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరిక

వాషింగ్టన్,**ఆగస్టు 4(రిపబ్లిక్ న్యూస్)**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరోసారి తన ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. ఇటీవల భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధిస్తున్నట్లు- ప్రకటించిన ట్రంప్.. తాజాగా మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరించారు. ఇప్పటికే భారత్‌పై విధించిన 25 శాతం ప్రతీకార సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి భారత్ భారీగా చమురు కొనుగోలు చేస్తోందని, ఆ చమురును మళ్లీ విక్రయిస్తోందన్నారు. బహిరంగ మార్కెట్‌లో చమురు విక్రయించి భారత్ లాభం గడిస్తోందంటూ ఆక్షేపించారు. భారత్ పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేయడం వల్ల రష్యాకు భారీగా ఆర్థిక వనరులు చేకూరుతున్నాయని, అందుకే ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపడం లేదని విమర్శించారు.ఈ మేరకు ఆయన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు.


# జార్ఖండ్ మాజీ సిఎం శిబూ సోరెన్ కన్నుమూత

**ఢిల్లీలోని గంగారామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస**

**దీర్ఘకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న సోరెన్**

**తండ్రి మరణాన్ని ధ్రువీకరించిన కుమారుడు, సీఎం హేమంత్ సోరెన్**

**జార్ఖండ్ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన గిరిజన నేత**



జార్ఖండ్ రాజకీయాల్లో ఓ శకం ముగిసింది. ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) వ్యవస్థాపకుడు శిబు సోరెన్ (81) సోమవారం ఉదయం కన్నుమూశారు. దీర్ఘకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన, ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మిగతాది 2లో...



# కాళేశ్వరం కమిషన్‌కు
# కేబినేట్ ఆమోదం

**అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను తీసుకుంటాం**

**అసెంబ్లీలో చర్చకు పెడతామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన**

హైదరాబాద్,**ఆగస్టు 4(రిపబ్లిక్ న్యూస్)**కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు- తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు- కమిషన్ సూచనలనుమిగతాది 2లో...

# ఆదోని మున్సిపల్ హైస్కూల్‌లో
# నో అడ్మిషన్ బోర్డు

## విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆనందం




కర్నూలు,**ఆగస్టు 4(రిపబ్లిక్ న్యూస్)**కర్నూలు జిల్లా ఆదోనిలోని నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు పెట్టిన విషయం తెలిసి చాలా ఆనందించానని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 1,725 మంది విద్యార్థులున్న ఆ స్కూల్‌లో ఈ ఏడాది అన్ని తరగతుల్లో 400 మందికిపైగా కొత్త విద్యార్థులు చేరడం ప్రభుత్వ విద్య పట్ల ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమన్నారు.
మిగతా2లో...

# ఆగస్టు 15 నుంచి
# 700 సేవలు ఆన్‌లైన్



**ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం**

**పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యత: సీఎం చంద్రబాబు**

**రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**2029 నాటికి తలసరి ఆదాయం రూ. 5.42 లక్షలకు పెంచాలని లక్ష్యం**

**ప్రతి ప్రభుత్వ శాఖకు పనితీరును కొలిచే ఇండికేటర్లు తప్పనిసరి**

**ఉత్పత్తులకు విలువ జోడించడం ద్వారానే జీఎస్డీపీ వృద్ధి సాధ్యం**

పీపుల్ (ప్రజలు), విజన్ (దార్శనికత), నేచర్ (ప్రకృతి), టెక్నాలజీ (సాంకేతికత)... అనే నాలుగు అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తేనే అత్యుత్తమ ఫలితాలు సాధించగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వ ప్రణాళికలు ఉండాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.మిగతాది 2లో...

# తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

**హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన**

**నాలాలు పొంగి పొర్లడంతో ట్రాఫిక్ జామ్**

**అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరిక**





# కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్
# విజయవంతం

**పంటలను నాశనం చేస్తున్న ఏనుగులను తరిమికొట్టిన కుంకీలు**

**సరిహద్దు రైతులకు ఇది పెద్ద భరోసా అన్న పవన్ కల్యాణ్**

**తదుపరి ఆపరేషన్ పుంగనూరులో చేపట్టేందుకు ఏర్పాట్లు**




# బనకచర్ల ప్రాజెక్టు పై తెలంగాణ అభ్యంతరాలు చెప్పడం సరికాదు.!




**గోదావరి నీటి సద్వినియోగంలో ద్వంద ప్రమాణాలపై తెలంగాణ ఆలోచించాలి.**

**సముద్రంలో కలిసే నీటిని మాత్రమే బనకచర్ల ప్రాజెక్టు ద్వారా మళ్లింపు.**

**ఏపీకి ఉన్న హక్కుతోనే బనకచర్ల ప్రాజెక్టు రూపకల్పన.**

**నీటి వనరుల వినియోగం ద్వారా రెండు రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడుకుందాం.**

**బనకచర్లతో రాయలసీమ సస్యశ్యామలమే చంద్రబాబు లక్ష్యం.**

**రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

# బనకచర్ల ప్రాజెక్టు పై తెలంగాణ అభ్యంతరాలు చెప్పడం సరికాదు.!

## గోదావరి నీటి సద్వినియోగంలో ద్వంద ప్రమాణాలపై తెలంగాణ ఆలోచించాలి. -రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.

**అమరావతి ఆగస్టు 4(రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణలోని కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సాగర్, గౌరవెల్లి, సంగమేశ్వర- బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టులకు ఎలాంటి అనుమతులూ లేవని వీటిపై ఏపీ ఎప్పుడూ అభ్యంతరాలు పెట్టకున్నా ఏపీ బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణా అభ్యంతరాలు వ్యక్తం చేస్తు%శీ%డటం సబబు కాదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.గోదావరి నీటిని సద్వినియోగం చేసుకునే విషయంలో తెలంగాణాకి ఓ న్యాయం, ఏపీకి ఓ న్యాయమా అని, ద్వంద ప్రమాణాలు ఎంతవరకు సమంజసమన్నది తెలంగాణ ఆలోచించాలని సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.
గోదావరి నుంచి ఏటా సగటున 3000 టీఎంసీల వరద నీరు సముద్రంలో కలుస్తోందన్నారు. 2025 సీజన్ ఆరంభంలోనే ఇప్పటి వరకూ 813 టీఎంసీల నీరు దిగువన సముద్రంలో కలిసిపోయిందని వెల్లడించారు. ప్రపంచంలోనే 50 లక్షల క్యూసెక్కుల వరద నీరు ప్రవహించే అవకాశం ఉన్న నదిగా గోదావరి విశిష్టమైన ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు.

### ఏపీకి సర్వహక్కులు ఉన్నాయి.

గోదావరి నదికి దిగువ రాష్ట్రంగా సముద్రంలో కలిసే నీటిని వినియోగించుకునేందుకు ఏపీ సర్వహక్కులూ కలిగి ఉందని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. పోలవరం- బనకచర్ల లింకు ప్రాజెక్టుతో సముద్రంలోకి వృధాగా కలిసే జలాలను మాత్రమే రాయలసీమకు తరలించాలని ఏపీ ప్రభుత్వం ప్రణాళికకు శ్రీకారం చుట్టిందన్నారు.సాగునీటి అవసరాలకు కూడా ఆ నీటిని వినియోగించుకునే అవకాశం ఉందన్నారు.తెలంగాణా సరిహద్దు తర్వాత భద్రాచలం దిగువన ఆంధ్రప్రదేశ్ భూభాగంలో ఉన్న శబరి, సీలేరు, తాలిపేరు నుంచి పెద్ద ఎత్తున నీటి ప్రవాహాలు ప్రధాన నదిలో కలుస్తున్నాయన్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.ముఖ్యంగా రుతుపవనాల సీజన్ లో నవంబరు వరకూ 100 రోజుల పాటు డిస్ట్రిబ్యూటరీస్ నుంచి గోదావరిలోకి వరద ప్రవాహాలు కొనసాగుతాయని అన్నారు. ఒడిశా నుంచి శబరీ నది కూనవరం వద్ద గోదావరిలో కలుస్తోందని,సీలేరు, పొట్టేరుల నుంచి శబరి ఉపనదికి వచ్చే ప్రవాహాలు భారీగానే ఉంటాయన్నారు.శబరి నుంచి ఏటా దాదాపు 270 టీఎంసీల నీటి ప్రవాహం



గోదావరిలో కలుస్తోందని తెలిపారు.సీలేరు నుంచి వచ్చే వరద నీటి ప్రవాహం కూడా భారీగానే ఉంటుందన్న విషయం తెలిసిందేనని పేర్కొన్నారు.

### అనవసరపు రాద్ధాంతం తగదు.

గోదావరి నదిపై కాళేశ్వరం ప్రాజెక్టును కట్టుకున్న తెలంగాణా పూర్తిగా ప్రాణహిత నుంచి వచ్చే నీటిని మళ్లించుకుంటోందని మంత్రి ఫరూక్ అన్నారు.కేంద్రం నుంచి ఎలాంటి అనుమతి లేకుండా కాళేశ్వరం, సీతారామ సాగర్, ఇతర ఎత్తిపోతల పథకాల ద్వారా 296 టీఎంసీలను తెలంగాణా తన అవసరాల కోసం తరలించుకుంటోందని మంత్రి విమర్శించారు.గోదావరి నుంచి సముద్రంలోకి వృధాగా కలుస్తున్న నీటిని సద్వినియోగం చేసుకునేందుకే పోలవరం-బనకచర్ల లింకు ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించిందని ఈ విషయంపై తెలంగాణ విమర్శలు సరికాదన్నారు. సముద్రంలో కలిసే నీటిని వరద కాలంలో మాత్రమే రోజుకు 2 టీఎంసీల చొప్పు 200 టీఎంసీల వరకూ నీటిని కరవుపీడిత ప్రాంతాలకు తరలిస్తే ఎగువ రాష్ట్రానికి వచ్చే ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు.నీటి వనరుల సద్వినియోగం చేసేందుకు, రాయలసీమ లాంటి కరవు ప్రాంతాల దాహార్తిని, సాగునీటి అవసరాలను తీర్చేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టుపై అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి ఫరూక్ ధ్వజమెత్తారు.లోవర్ రైపేరియన్ రైట్స్ అనేది నదీ జలాల చట్టంలో ఓ ముఖ్యమైన అంశమని దిగువ పరివాహక ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాలకు ప్రత్యేక హక్కులు ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు.

### సముద్రంలో కలిసే నీటిని వినియోగించుకునేందుకే బనకచర్ల రూపకల్పన.

సముద్రంలోకి కలిసే 3000 టీఎంసీల నీటిలో 200 టీఎంసీలను మాత్రమే పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు ద్వారా వినియోగించుకోవాలని భావిస్తున్నామని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.జీడబ్ల్యూడిటి అవార్డు లోని క్లాజ్ - 4 ప్రకారం రాష్ట్రాలకు, గోదావరి నుండి ఇతర రివర్ బేసిన్లకు నీటిని తరలించే హక్కు ఉందని మంత్రి వెల్లడించారు. ఆ ప్రకారమే తెలంగాణ రాష్ట్రం కాళేశ్వరం, సీతారామ లిఫ్టు ప్రాజెక్టులు చేపట్టిందని, కొన్ని అనుమతులు ఈ క్లాజు ప్రకారమే వారికి కేంద్ర జలసంఘం ఇచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ కూడా ఈ హక్కుతోనే బనకచర్ల ప్రాజెక్టును చేపడుతోందని అన్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు సానుకూలమేనని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారని,రెండు తెలుగు రాష్ట్రాల రైతులు, ప్రజలు గోదావరి నీటిని సద్వినియోగం చేసుకోవాలన్నదే చంద్రబాబు లక్ష్యమని మంత్రి ఫరూక్ అన్నారు. నీటి వనరుల్ని వినియోగించుకుని రెండు రాష్ట్రాల ప్రయోజనాలనూ కాపాడుకుందామని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు.

# కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతం: పవన్ కల్యాణ్

**అమరావతి ఆగస్టు 4(రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్‌లో ఏళ్ల తరబడి రైతులను వేధిస్తున్న ఏనుగుల సమస్యకు పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్రంలో తొలిసారిగా చేపట్టిన 'ఆపరేషన్ కుంకీ' విజయవంతమైందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండలం మొగిలి ప్రాంతంలో పంటలను ధ్వంసం చేస్తున్న అడవి ఏనుగుల గుంపును.. శిక్షణ పొందిన కుంకీ ఏనుగులు విజయవంతంగా అడవిలోకి తరిమికొట్టాయని వెల్లడించారు. ఈ ఆపరేషన్ సఫలం కావడంతో సరిహద్దు ప్రాంతాల రైతులకు భరోసా లభించినట్లయిందని పేర్కొన్నారు. "గత 15 రోజులుగా మొగిలి ప్రాంతంలోని మామిడి తోటలపై అడవి ఏనుగుల గుంపు దాడులు చేస్తూ తీవ్ర నష్టం కలిగిస్తోంది. ఈ సమాచారంతో అప్రమత్తమైన అటవీ శాఖ అధికారులు 'ఆపరేషన్ కుంకీ'కి శ్రీకారం చుట్టారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు ఈ ఆపరేషన్‌ను కొనసాగించారు. ఇందులో భాగంగా కర్ణాటక నుంచి ప్రత్యేకంగా తెప్పించిన కృష్ణ, జయంత్, వినాయక అనే మూడు కుంకీ ఏనుగులను రంగంలోకి దించారు. ఈ కుంకీలు అడవి ఏనుగుల గుంపును ధైర్యంగా ఎదుర్కొని, తిరిగి అటవీ ప్రాంతంలోకి వెళ్లేలా దారి మళ్లించాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా 'కృష్ణ' అనే కుంకీ చాలా చురుగ్గా వ్యవహరించి ఆపరేషన్ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిందని వారు పేర్కొన్నారు.మొగిలి ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉన్న సమాచారంతో అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తీసుకువచ్చిన అనంతరం రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్ విజయవంతంగా చేపట్టడం ఆనందాన్నిచ్చింది. ఏనుగుల సంచారంతో ఇబ్బందులు పడుతున్న సరిహద్దు ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏనుగుల గుంపు నుంచి పంటలను, ప్రజల ప్రాణాలు కాపాడే దిశగా ప్రణాళికాబద్ధంగా పని చేస్తుంది అనడానికి కుంకీలతో చేపట్టిన ఆపరేషన్ తొలి అడుగు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న అటవీ అధికారులకు, మావటిలు, కావడిలకు అభినందనలు తెలియజేస్తున్నాను. అలాగే అడిగిన వెంటనే కుంకీ ఏనుగులు రాష్ట్రానికి ఇచ్చి సహకరించిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గారికి, ఆ రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే గారికి మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు" అని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

# మద్యం ఆదాయమే కాదు...ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యం

**(మొదటి పేజి తరువాయి)**
. సోమవారం సీఎం చంద్రబాబు సచివాలయంలో ఆబ్కారీ శాఖపై రివ్యూ చేశారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం ఉన్న బార్ పాలసీ గడువు తీరడంతో.... సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపాదనలు వివరించారు. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు- సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 840 బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్ధతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ.75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే సూచన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది. కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో...అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు. పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా.... పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు. గతంలో మన రాష్ట్రంలో నాణ్యమైన మద్యం లేకపోవడం, అధిక ధరలు, మంచి బ్రాండ్లు దొరక్క పోవడం వల్ల పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగేవాళ్లని గుర్తు చేశారు. మరోవైపు దీన్ని సొమ్ము చేసుకోవడానికి అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వాళ్లని... ఇప్పుడు ఆ సమస్య లేకుండా పోయిందని అధికారులు చెప్పారు. అయితే ఇప్పుడు 12 జిల్లాల్లో పూర్తి స్థాయిలో ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటించామని... ఈ నెలలో మరో 8 జిల్లాలను ఇల్లిసిట్లీ- డిస్టిల్డ్ లిక్కర్ ( ఐడి లిక్కర్) ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని చెప్పారు. సెప్టెంబర్ నాటికి మిగిలిన 6 జిల్లాలను కూడా ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని అధికారులు సీఎంకు తెలిపారు.

# తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

హైదరాబాద్ ,ఆగస్ట్4(ఆర్ఎన్ఎ): కొన్నిరోజులుగా వర్షాలు లేక పంటలు ఎండుతున్న రైతులకు వాతావరణం చల్లటి జల్లులకబురు చెప్పింది. సోమవారం తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్‌లో కుండపోత వాన కురవటంతో రాష్ట్రం అంతటా విస్తరించే అవకాశం ఉందని ముందుగా వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అనుకున్నట్లుగానే వర్షాలు రాష్ట్రం అంతటా విస్తరించాయి. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తుంటే.. మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటం రైతులకు కాస్త ఊరటనిచ్చు అశంమని చెప్పవచ్చు. రంగారెడ్డి, వికారదాబాద్, నల్గొండ జిల్లాల్లో కొన్ని ఏరియాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, మంచిర్యాలు, మెదక్, నాగర్ కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో తేలికపాటి వర్షం కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. గాలి వేగం గరిష్టంగా గంటకు 40 కి.మీ కంటే తక్కువ (గాలులలో) ఉండగా.. తేలికపాటి ఉరుములతో కూడిన వర్షాలు వచ్చే అవకాశం వుందని తెలిపారు.
మరోవైపు హైదరాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో మోస్తరు వర్షం వచ్చే అవకాశం వుంది.హైదరాబాద్ లో వాన బీభత్సం సృష్టించింది. సోమవారం మధ్యాహ్నం మొదలైన వాన నాన్ స్టాప్ గా కురుస్తూ నగరాన్ని ముంచేసింది. కుండపోత అనే పదం కూడా తక్కువే అన్నట్లుగా కురిసిన వానకు నగరంలో ఎక్కడ చూసినా నీళ్లతో వాగులు, చెరువులను తలపించాయి. రోడ్లన్నీ నదులను గుర్తు చేశాయి. సుమారు గంటకు పైగా వర్షం కురుస్తూనే ఉంది. పలు ప్రాంతాల్లోమోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఇవాళ కురిసిన వర్షంలో సిటీలోనే సంపన్న ఏరియాగా పేరున్న జూబ్లీహిల్స్ లో అత్యధిక వర్షపాతం నమోదైంది. జడివాన కురిసినట్లుగా వర్షం దంచికొట్టడంతో జూబ్లీహిల్స్ లో 7.4 -ప వర్షపాతం నమోదైనట్లు- వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటలోగా ఇంత వర్షపాతం నమోదవ్వడం చాలా కాలం తర్వాత నగర వాసులు చూస్తున్నారు. జూబ్లీహిల్స్ తర్వాత మెహిదీపట్నంలో 5.3 -ప వర్షం కురిసింది. ఆ తర్వాత శ్రీనగర్ కాలనీ లో 5 సెంటీ-మీటర్ల వాన నమోదైంది. ఆ తర్వాత వర్షపాతం వరుసగా బంజారాహిల్స్ 4.6, యూసఫ్ గూడా 3.9 , ఖైరతాబాద్ 3.6 , మైత్రివనం 3.4, కూకట్ పల్లి3, మెహిదీపట్నం 3 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోందైంది. మరోవైపు రాజేంద్రనగర్, కాప్రా, చర్లపల్లి, గాంధీభవన్, అత్తాపూర్, ఫలక్నామా, మల్కాజిగిరి, మూసాపేట్, ఏఎస్ రావు నగర్, మాదాపూర్, మల్లపల్లి, గోషామహల్, ఆనంద్ బాగ్ ఏరియాల్లో 2 -ప వర్షం కురిసినట్లు- వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇక భారీ వర్షం కారణంగా నగరవాసులు బయటికి రావద్దని సిటీ- ట్రాఫిక్ పోలీసులు, హైడ్రా అధికారులు సూచించారు. నాలాలు పొంగుతుండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జాం అవుతున్న కారణంగా.. రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ లో ఇరుక్కుంటారని హెచ్చరించారు. వాన నిలిచే వరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో ఎన్నడూ లేనంత వాన కురుస్తోంది. దీంతో నగరంలో వీధులన్నీ జలమయం అయ్యాయి. భారీ వరద కారణంగారోడ్లు వాగులు, నదులను తలపిస్తున్నాయి.

# జార్ఖండ్ మాజీ సిఎం శిబూ సోరెన్ కన్నుమూత

**(మొదటి పేజి తరువాయి)**
నెల రోజుల క్రితం స్ట్రోక్‌కు గురైనప్పటి నుంచి ఆయన లైఫ్ సపోర్ట్‌పైనే ఉన్నారు. తన తండ్రి మరణవార్తను ఆయన కుమారుడు, ప్రస్తుత జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ సోషల్ మీడియా ద్వారా ధ్రువీకరించారు. "గౌరవనీయులైన దిశోమ్ గురు మనందరినీ విడిచి వెళ్లిపోయారు. ఈ రోజు నేను ఒంటరినైపోయాను..." అని ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు.ప్రజలు "గురూజీ" అని, "దిశోమ్ గురు" అని ప్రేమగా పిలుచుకునే శిబు సోరెన్, జార్ఖండ్ రాష్ట్ర రాజకీయాలపై చెరగని ముద్ర వేశారు. ఆయన మూడుసార్లు సీఎంగా, ఎనిమిదిసార్లు లోక్‌సభ సభ్యుడిగా, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగానూ కీలక బాధ్యతలు నిర్వర్తించారు. గిరిజన హక్కుల కోసం, ఝార?ండ్ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన సాగించిన పోరాటం చారిత్రాత్మకమైనది. ఈ కారణంగానే ఆయనను "ఆధునిక ఝార?ండ్ పితామహుడు"గా గౌరవిస్తారు.1944లో నేటి ఝార?ండ్‌లోని నేమ్రా గ్రామంలో శిబు సోరెన్ జన్మించారు. ఆయన తండ్రి, ఓ పాఠశాల ఉపాధ్యాయుడు. వడ్డీ వ్యాపారుల చేతిలో హత్యకు గురయ్యారు. ఈ ఘటన ఆయన జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల 10వ తరగతితోనే చదువు ఆపేసిన సోరెన్, 18 ఏళ్ల వయసులోనే గిరిజన యువతను సమీకరించేందుకు "సంథాల్ నవయువక్ సంఘ్"ను స్థాపించారు. ఇదే ఆ తర్వాత ఝార?ండ్ ముక్తి మోర్చా ఆవిర్భావానికి పునాది వేసింది. ఆయన అంత్యక్రియలకు సంబంధించిన వివరాలను త్వరలో వెల్లడిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

# కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

**(మొదటి పేజి తరువాయి)**
అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు. జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టు-కొని న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించాం. ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సీఎం కేసీఆరే అని నివేదికలో పేర్కొన్నారు. నిపుణుల కమిటీ- సూచనలకు కాకుండా సొంత నిర్ణయంతోనే మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించారు. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆరోపించారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణ చేయిస్తామని మేనిఫెస్టోలో చెప్పామని, కమిషన్ చైర్మన్‌గా వ్యవహరించిన పీసీ ఘోష్ నిబద్ధత ఉన్న వ్యక్తి అని రేవంత్ చెప్పారు. కేసీఆర్, హరీష్ రావు సహా అనేక మందిని ఘోష్ విచారించారని, 16 నెలల విచారణ తరువాత 665 పేజీల నివేదిక ఇచ్చారని సీఎం తెలిపారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని..అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిపోయిందని సీఎం విమర్శించారు. వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్లను ప్రారంభించారని, రీడిజైనింగ్ పేరుతో కేసీఆర్ డిజైన్లను మార్చారని ఆరోపించారు. ప్రాజెక్ట్ నిర్మించిన మూడేళ్ల లోపే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని సీఎం గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్లలో కూడా లోపాలున్నాయని రిపోర్ట్ ఇచ్చిందని సీఎం రేవంత్ చెప్పారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, త్వరలోనే అసెంబ్లీకి నివేదికను రిపోర్ట్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్ని పార్టీల సూచనలు, అభిప్రాయాలు తీసుకుంటామని సీఎం తెలిపారు. అందరి ఆమోదం మేరకు ఏం చేయాలో నిర్ణయిస్తామని రేవంత్ చెప్పారు.
ప్రజాప్రతినిధులకు కమిషన్ నివేదిక ఇస్తామని, అందరూ స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పొచ్చని సీఎం రేవంత్ వెల్లడించారు. ఎవరి పైనా వ్యక్తిగత ద్వేషంతో నిర్ణయాలు తీసుకోవడం లేదని, కమిషన్ రిపోర్ట్‌పై ఎవరు ఏ రకంగా మాట్లాడతారనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## ఆదోని మున్సిపల్ హైస్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు

**(మొదటి పేజి తరువాయి)**
ఈ మేరకు మంత్రి లోకేశ్ సోషల్‌మీడియాలో పోస్టు పెట్టారు. నో అడ్మిషన్ బోర్డు పెట్టి, అడ్మిషన్స్ అయిపోయాయని తల్లిదండ్రులకు నచ్చచెబుతున్నా.. తమ పిల్లాడు ఒక్కడిని చేర్చుకోండి సార్ అని బతిమాలుతుంటే కాదనలేకపోతున్నామంటు-న్న హెడ్‌మాస్టర్ ఫయాజుద్దీన్, టీ-చర్లు, సిబ్బందికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రతి స్కూల్‌లో ఇలాగే నో అడ్మిషన్ బోర్డులు కనిపించాలి. తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్య పట్ల నమ్మకం కల్పించిన ఉపాధ్యాయులే ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌ను తీర్చిదిద్దే రథసారథులు'అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# ఆగస్టు 15 నుంచి 700 సేవలు ఆన్‌లైన్

**(మొదటి పేజి తరువాయి)**
సోమవారం సచివాలయంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ), కీలక పనితీరు సూచికలపై (కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్) ప్రణాళికా శాఖ సహా పలువురు ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.
ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రజలనే కేంద్రంగా చేసుకొని, భవిష్యత్ విజన్‌తో స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. పర్యావరణానికి హాని కలగకుండా, టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుంటూ పాలన సాగించాలి. ఈ నాలుగు సూత్రాలను సమన్వయం చేసుకుంటూ పనిచేస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయి" అని పేర్కొన్నారు.

**ఆగస్టు 15 నుంచి 700 సేవలు ఆన్‌లైన్**
రానున్న ఆగస్టు 15వ తేదీ నుంచి 700 రకాల ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించారు. పాలనలో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు టెక్నాలజీని గరిష్ఠంగా వాడుకోవాలని సూచించారు. 2029 నాటికి రాష్ట్ర తలసరి ఆదాయాన్ని రూ. 5.42 లక్షలకు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇది రూ. 3,47,871గా ఉండాలని స్పష్టం చేశారు.

**ప్రతి శాఖకు పనితీరు ఇండికేటర్లు**
ప్రతి ప్రభుత్వ విభాగం తమ పనితీరును కొలిచేందుకు నిర్దిష్ట ఇండికేటర్లను ఏర్పాటు చేసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. నీతి ఆయోగ్ తరహాలో రాష్ట్ర ప్రణాళికా విభాగం అన్ని శాఖలను ముందుకు నడిపించాలన్నారు. "రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరిగితేనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని అందించగలం. వ్యవసాయం, మైనింగ్ వంటి రంగాల్లో ఉత్పత్తులకు విలువ జోడింపుపై (వాల్యూ ఎడిషన్) దృష్టి సారించాలి" అని ఆయన సూచించారు. ప్రస్తుతం ఉద్యానవన పంటల ద్వారా రూ. 1,26,098 కోట్లు, ఆక్వా ద్వారా రూ. 1.12 లక్షల కోట్ల జీవీఏ వస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు.

**మనకు మనమే తెలివైన వాళ్లమని అనుకుంటే ఎలా?**
"కేవలం 60 లక్షల జనాభా, పరిమితమైన వనరులతో సింగపూర్ దేశం అంతర్జాతీయంగా విజయాలు సాధిస్తోంది. భారత్ లో 140 కోట్లకు పైగా జనాభా, అపారమైన వనరులతో చాలా విజయాలు సాధించే అవకాశం ఉంది. బయటి ప్రపంచం చూడకుండా మనకు మనమే తెలివైన వాళ్లని భావించుకోవడం సరికాదు. ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే సమాచారాన్ని క్రోడీకరిస్తే అది అతిపెద్ద సంపద అవుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆ సమాచారాన్ని విశ్లేషించి వినియోగించుకుని ప్రభుత్వ శాఖల సామర్థ్యాన్ని పెంచుకునే అవకాశముంది. అలాగే ప్రతీ త్రైమాసికానికీ సాధిస్తున్న పురోగతిపై ప్రభుత్వ శాఖలు సమీక్షించుకోవాలి" అని సీఎం చంద్రబాబు సూచించారు.

# గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజును కలిసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 4(రిపబ్లిక్ న్యూస్)**



గోవా రాష్ట్ర గవర్నర్ అశోక్ గజపతి రాజును కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ వర్షకాల సమావేశాలలో పాల్గొంటున్న ఎంపీ, పార్లమెంటుకు వచ్చిన గజపతిరాజును కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఇటీవల గోవా గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన ఆయనకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు.

# రాయపాటి శ్రీనివాస్ కు 'సౌత్ అమెరికా' అవార్డు

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 04 (రిపబ్లిక్ న్యూస్ )**



సౌత్ అమెరికా దేశానికి చెందిన వెనిజులా అంతర్జాతీయ సంస్థ వరల్డ్ లిటరరీ ఫోరం ఫర్ పీస్ అండ్ హ్యూమన్ రైట్స్ అంతర్జాతీయ సంస్థ నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ప్రతినిధి, నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆల్ ఇండియా నేషనల్ జనరల్ సెక్రెటరీ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ కు ఆ సంస్థ అంతర్జాతీయ అధ్యక్షులు హెచ్ . ఈ డ్యూక్ డాక్టర్ సంతోష్ కుమార్ బిశ్వ నేడు అంతర్జాలంలో జరిగిన అంతర్జాతీయ స్థాయి సమావేశంలో గత 36 సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా అంతర్జాతీయ స్థాయి ప్లాటినం మెడల్ స్టాండర్డ్స్ ఆఫ్ ఎక్సలెన్సీ అచీవ్మెంట్ అవార్డును అందజేశారు. ముఖ్యంగా ఆధార్ లేని అనాథలను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా చేయడం, ఇంటింటి సర్వే ద్వారా దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడిన పేద చిన్నారులను గుర్తించి వైద్య సేవలను అందించడం, నిరుపేద పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, బీరువాలు, సానిటరీ నాప్ కిన్స్ ,నోట్ బుక్స్ ,టూత్ పేస్టులు ,టూత్ బ్రష్ లు పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

# అర్హులకు ఇళ్ల పట్టాలు అందించాలి

## -రాష్ట్ర మంత్రి టీజీ భరత్

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 4 (రిపబ్లిక్ న్యూస్)**



కర్నూలు నియోజకవర్గంలో అర్హులందరికీ ఇళ్ల పట్టాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. నగరంలోని స్టేట్ గెస్ట్ హౌస్ లో ఆయన రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో అర్హులకు ఇళ్ల పట్టాలు ఇళ్ల స్థలాల విషయంపై చర్చించారు. అమీర్ హైదర్ ఖాన్ నగర్, కారల్మార్క్స్ నగర్, బుధవారం పేట, జగన్నాథ గట్టుపై టిడ్కో ఇళ్లతోపాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు ఇళ్ల పట్టాలు లేనిచో వారికి పట్టాలు ఇచ్చే విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. కర్నూల్లో ఇళ్ల పట్టాల సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ క్వార్టర్స్ గురించి ఆరా తీశారు ఖాళీగా ఉన్న వాటిని ఇతరులు ఆక్రమించకుండా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి చెప్పారు డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, కర్నూల్ రూరల్ ఎమ్మార్వో రమేష్ బాబు, అర్బన్ ఎమ్మార్వో రవికుమార్, కల్లూరు ఎమ్మార్వో ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే చరితమ్మకు..మంత్రి,ఎమ్మెల్యే శుభాకాంక్షలు

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 4 (రిపబ్లిక్ న్యూస్)**




పాణ్యం ఎమ్మెల్యే చరితారెడ్డి జన్మదిన సందర్భంగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం,ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ మరియు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే చరితమ్మ జన్మదినం సందర్భంగా కర్నూలు మద్దూర్ నగర్ లో ఆమె స్వగృహం దగ్గర ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులతో ఆ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది మంత్రి టీజీ భరత్,ఎమ్మెల్యే జయసూర్య పూల బోకెలతో చరితమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా అధికారులు నాయకులు కార్యకర్తలు పూల బోకేలు స్వీట్లతో శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా కలెక్టరు రంజిత్ బాషా ఆదేశాల మేరకు పట్టా మంజూరు చేసిన కల్లూరు తహసిల్దార్ కే ఆంజనేయులు

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 4 (రిపబ్లిక్ న్యూస్ ):**



కల్లూరు మండల పరిధిలోని గోకులపాడు గ్రామ నివాసి అయిన శ్రీ యస్ రహమాతుల్లా %S/o% షాబుద్దీన్ ఇంటి నివాస పట్టా కొరకు జిల్లా కలెక్టర్ కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ పెట్టుకున్నారు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష జిల్లా రెవెన్యూ అధికారి డివిజనల్ ఆఫీసర్ కిడారి సందీప్ కుమార్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు ఆర్డిఓ కల్లూరు కే ఆంజనేయులు దరఖాస్తును పరిశీలించి పట్ట మంజూరు చేయవలసిందిగా తెలియజేశారు విచారణ జరిపి అర్జీ దారుడు అయిన రహమాతుల్లా %%S/o% షాబుద్దీన్ కి ఇంటి నివాస పట్టా మంజూరు చేసారు. పట్టా పొందిన రహమాతుల్లా %S/o% షాబుద్దీన్ మాట్లాడుతూ నేను వికలాంగుడిని గత 15 సంవత్సరాలు నుండి ప్రయత్నం చేస్తున్న గతం లో పట్టా ఇవ్వలేదు. కానీ ప్రస్తుత జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత చేరువతో పట్టా పొందినందుకు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే పట్టా మంజూరు చేసిన కల్లూరు తహసీల్దార్ కె ఆంజనేయులుకి ధన్యవాదాలు తెలియజేసారు.

# నాపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా ఖండిస్తున్న

**రిపబ్లిక్ న్యూస్ పాములపాడు:**

నంద్యాల జిల్లా పాములపాడు మండలంలో చేలిమిళ్ళ గ్రామం నందు పుల్యాల చంద్రశేఖర్ రెడ్డి అను నాకు సర్వేనెంబర్ 191/%ఎ% లో 6.46 సెంట్లు భూమిని నాదెండ్ల బాలరత్నం నుండి 2024 లో కొనుగోలు చేశానని అంతే తప్ప ఎలాంటి ఆక్రమణలకు పాల్పడలేదని ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ పొలానికి సంబంధించిన డాక్యుమెంట్లు ఆర్డి ఆర్డరు కలెక్టర్ ఆర్డర్ తాసిల్దార్ రిపోర్ట్స్ అన్ని ఉన్నాయని తెలియజేశారు అదే గ్రామానికి చెందిన బోయ వెంకటేశ్వర్లు బోయ నారాయణలు మధ్య దళాలు ద్వారా మా భూమిని ఆన్లైన్ ఎక్కించుకొని పులం రావు సుమిత్ర భాయ్ జయలక్ష్మి శ్రీదేవి జ్యోతిల పేర్ల మీద ఇల్లీగల్ గా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వారు తెలియజేశారు వారి పేర్ల మీద భూమికి సంబంధించిన పేపర్లు ఆన్లైన్లో ఏమి లేవన్నారు ఈ పొలానికి సంబంధించిన డాక్యుమెంట్లు అన్ని లీగల్ గానే ఉన్నాయని నాపైన వారు చేసినభూ కబ్జారోపణలు పూర్తిగా అవాస్తము అన్నారు పై వారందరూ గతంలో నాకు సంబంధించిన వారిని గొడ్డలితో దాడి చేయడం జరిగిందని దానికి సంబంధించిన పాములపాడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు నాపై పత్రికలో వచ్చిన వార్తలు పూర్తిగా అవాస్తవం అని పేర్కొన్నారు నేను 2024లో 191/%ఎ% సంబంధించిన భూమిని కొనుగోలు చేశాను తప్ప ఎలాంటి భూ ఆక్రమణకు పాల్పడలేదని ప్రతి కలలో వచ్చిన వార్తలు పూర్తిగా అవాస్తవం అని వాటిని నేను ఖండిస్తున్నానని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు

## పార్టీ అభ్యున్నతి కోసం కష్టపడి పనిచేసే వారికి

# తప్పక నామినేటెడ్ పదవులు వస్తాయ్..

- రాష్ట్రాన్ని నెంబర్-1గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి
- దేశంలో పేరు ఎన్నిక గల పారి శ్రామిక వేత్తల చూపు ఓర్వకల్లువైపు
- డ్రోన్ సాంకేతికతను అందిపుచ్చుకోవాలి : పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి
- సహకార పరపతి సంఘ సభ్యులందరికీ పథకాలు ప్రతి ఒక్కరికి చేరవేసేందుకు కృషి..
- ఉలిందకొండ సహాయ సహకార పరపతి సంఘం యుద్ధం వెంకట రమణ



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 04(రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్రాన్ని నెంబర్-1గా తీర్చిదిద్దే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విదేశీ పర్యటనలు చేస్తూనే రాష్ట్రానికి పరిశ్రమలు రాబట్టేందుకు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే గౌరు చరిత పేర్కొన్నారు. దేశంలో పేరు ఎన్నిక గల పారి శ్రామిక వేత్తల చూపు ఓర్వకల్లువైపు ఉందన్నారు. పాణ్యం నియోజకవర్గ పరిధిలో ఓర్వకల్లు ఉండటం మనకెంతో గర్వంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఓర్వకల్లు ప్రాంతాన్ని చంద్రబాబు నాయుడు 2016 లోనే పారిశ్రామిక హబ్ ప్రకటించినట్లు గుర్తుచేశారు. ఇప్పటికే పేరెన్నిక గల జయరాజు స్టీల్ ప్లాంట్, విమానాశ్రయం, సోలార్ వంటివి ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఓర్వకల్లు మండలానికి సెమీ కండక్టర్, రిలయన్స్, సివిక్ తో పాటు 300 ఎకరాల్లో 7000 కోట్ల బడ్జెట్ తో డ్రోన్ హబ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. పార్టీ అభ్యున్నతికి పాటుపడిన ప్రతి ఒక్కరికి తప్పక పదవులు వస్తాయని ఎమ్మెల్యే గౌరు చరిత పేర్కొన్నారు. ఎమ్మెల్యే గ్రామానికి చేరుకోగానే యుద్ధం కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు గజమాలతో స్వాగతిస్తూ.. ఘన స్వాగతం పలికారు. ఉలిందకొండ సహాయ సహకార పరపతి సంఘం యుద్ధం వెంకట రమణ అధ్యక్షుడిగా పదవి దక్కడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం యుద్ధం వెంకటరమణ మాట్లాడుతూ సహకార పరపతి సంఘ సభ్యులందరికీ ప్రభుత్వం నుండి అందించే పథకాలు ప్రతి ఒక్కరికి తన వంతు బాధ్యతగా చేరవేసేందుకు కృషి చేస్తానన్నారు. రైతులకు సకాలంలో అన్ని రకాల సేవలు పొందేందుకు ప్రత్యేక చొరవ



చూపుతానని స్పష్టం చేశారు. అంతకు ముందు గ్రామంలో కూటమి శ్రేణులతో కలిసి బాణసంచా పేలుస్తూ, డప్పు వాయిద్యాలు నాయకులు, కార్యకర్తలు కేరింతల మధ్య భారీ ర్యాలీ చేపట్టారు. అభిమానుల మధ్య యుద్ధం వెంకట రమణ తన ప్రమాణ స్వీకారాన్ని పూర్తి చేశారు.

# రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు ఇచ్చిన ఉత్తర్వులు తక్షణమే ఉపసంహరించుకోవాలి.. ఎస్ఎఫ్ఐ

**పాఠశాలలో ఉన్న సమస్యలను బయటకు రానివ్వకుండా చేసే ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలి.**

**విద్యాశాఖ ఇచ్చిన ఈ ఉత్తర్వులు ద్వారా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు విద్యను వ్యాపారం చేస్తాయి.**

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 4 (రిపబ్లిక్ న్యూస్)**

ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు పాఠశాలలోనికి మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మినహా, ఎవరిని అనుమతించరాదని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు ఇచ్చిన ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధంగా ఉందని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయి ఉదయ్, రంగప్ప మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ అధికారులు ఇచ్చిన ఉత్తర్వులు విద్యార్థుల స్వేచ్ఛను హరించేల ఉందని అన్నారు. ఈ ఉత్తర్వులు వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు బయటకి రాకుండా విద్యార్థులనోరు నొక్కేప ప్రయత్నంలో భాగంగా ఈ ఉత్తర్వులు ఇచ్చారని. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థి సంఘాలతో చర్చలు జరిపే వారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో ఎటువంటి




రాజకీయాలకు తావివ్వమని చెప్పి వారి రాజకీయ లబ్ధి కోసం పాఠశాలల్లోనే పేరెంట్స్ టీచర్ మీటింగ్ పేరుతో స్థానిక ఎమ్మెల్యేలు వారి అనుచరులు పాఠశాలల్లోకి పంపి రాజకీయ ప్రచారం చేశారని అన్నారు. వారు వెళ్ళిన పాఠశాలల సమస్యలు చెప్పినవారిని బెదిరించిన సంఘటనలు కూడా జరిగాయన్నారు. ఇంతజరిగిన విద్యాశాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఒకవేళ రాష్ట్రంలో ఈ ఉత్తర్వులు అమలు జరిగితే ప్రైవేట్, కార్పోరేటు పాఠశాలల విద్యా వ్యాపారం అవుతుంది. ఈ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో జరిగే అరాచకాలను వ్యాపారన్నీ, అన్యాయాలను బయటకు తీసే అవకాశం లేకుండా వారి దోపిడీని పెంచుకునేందుకు దోహద పడుతుందన్నారు. గతంలో విద్యార్థి సంఘాలుగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో జరిగే దోపిడిని అడ్డుకొని, ప్రభుత్వం దృష్టికి తెచ్చే పరిస్థితి ఉండేది కానీ ఈ ఉత్తర్వుల ద్వారా ప్రజాస్వామ్య స్వేచ్ఛను హరిస్తున్నందున ఈ ఉత్తర్వులను దగ్ధం చేస్తున్నామని తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి ఈ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని అన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను ఐక్యం చేసి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కర్నూల్ నగర అధ్యక్షులు అబుబకర్, పి ఎస్ ఎన్ జిల్లా కన్వీనర్ అమర్, నగర ఉపాధ్యక్షులు అంజి, పృధ్వి, నగర సహాయ కార్యదర్శి యోగి, దీక్షిత్, మురళి, హరి పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 04(రిపబ్లిక్ న్యూస్)**

పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకూడదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.

ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..ఈ రోజు ఎక్కువగా పిజిఆర్ఎస్ లో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, గురుకుల పాఠశాలల సీట్లు అర్జీలు ఎక్కువగా వచ్చాయన్నారు.. ఈ అర్జీలకు సంబంధించిన శాఖల అధికారులు ప్రతి కేసు పై ప్రత్యేక దృష్టి సారించి, ఎంపిడిఓ, సచివాలయ సిబ్బందితో మాట్లాడి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. తల్లికి వందనం గ్రీవెన్స్ కు సంబంధించి ఎంపీడీవో ల పరిధిలో



పెండింగ్ ఉన్న అర్జీలను జిల్లా పరిషత్ సీఈఓ, తహసీల్దార్ ల వద్ద పెండింగ్ లో ఉన్న అర్జీలను డి ఆర్ ఓ పర్యవేక్షించి, వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వీటిని పరిష్కరించకపోతే మళ్లీ మళ్ళీ ఇవే సమస్యలు వస్తున్నాయన్నారు..

రెవెన్యూ కు సంబంధించిన దరఖాస్తులను తహసీల్దార్ లు ఏ విధంగా పరిష్కరిస్తున్నారని పరిశీలించాలని ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు ఆర్డీఓ, పత్తికొండ ఆర్డీఓ లను, గ్రీవెన్స్ స్పెషల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు... ఈ అంశం పై వచ్చే వారం సమీక్ష నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను సక్రమంగా పరిష్కారం చేశారా లేదా అని ఆడిట్ చేయాల్సి ఉందన్నారు.. ఆడిట్ చేయడంలో దేవాదాయ శాఖ, జిల్లా నీటి వనరుల శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, పశు సంవర్ధక శాఖ, వక్ఫ్ బోర్డు శాఖల వద్ద ఆడిట్ పెండింగ్ లో ఉందని, త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు... అదే విధంగా లాగిన్ లో వచ్చిన అర్జీలను కొన్ని శాఖలు ఎప్పటికప్పుడు చూడడం లేదని, అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.


సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 10, కర్నూలు ఆర్డీఓ వద్ద 6, పత్తికొండ ఆర్డీఓ వద్ద 7, కలెక్టరేట్ ఏవో వద్ద 2, సర్వే ఏడి, డిఆర్డిఏ పిడి, హౌసింగ్ పిడి, ఇరిగేషన్ ఎస్ఈ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, వక్ఫ్ బోర్డు ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్నాయని, వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# యస్.యస్. ట్యాంక్ ను డంపింగ్ యార్డు వ్యర్థాల నుండి కాపాడండి

## టీడీపీ నాయకులు బాబా ఫక్రుద్దీన్ వలి

**అనంతపురం కార్పోరేషన్, ఆగస్టు 04(రిపబ్లిక్ న్యూస్):**

నగరంలోని ఎస్.ఎస్. ట్యాంక్ ను డంపింగ్ యార్డ్ వ్యర్థాలతో నిర్వీర్యము చేయడం ఆపాలని జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు బాబా ఫక్రుద్దీన్ వలి ఒక ప్రకటనలో వినతి చేశారు. ఎస్.ఎస్. ట్యాంక్ పరిసర ప్రాంత స్థానికులతో కలిసి అనంతపురం నగరపాల సంస్థ లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. నగరంలోని గుత్తి రోడ్డులోని కంపోస్ట్ యార్డు యందు యాంత్రీకరణ మిషన్ల ద్వారా మిగిలిపోయిన



వ్యర్థాలను ఎస్.ఎస్. ట్యాంక్ ప్రాంగణంలో వేయడము సరికాదని తెలిపారు. దశాబ్దాల చరిత్ర కలిగిన ఎస్.ఎస్. ట్యాంక్ అనంతపురం నగర ప్రజల దాహార్తిని తీర్చే నీటి ప్రాజెక్టు అని పేర్కొన్నారు. వందల కోట్ల రూపాయల ఏర్పాటు తో చేసిన నీటి ప్రాజెక్టు లో విషవాయువులు వెదజల్లే వ్యర్థాలు నింపడం సమంజసమా అని అధికారులను ప్రశ్నించారు. ఒకవేళ డంపింగ్ యార్డ్ వ్యర్థాలను వేయుటకు చట్ట పరంగా స్థల సేకరణ చేపట్టాలే తప్ప, ప్రజలకు తెలియజేయకుండా గోప్యంగా వ్యర్థాలను వేయడము ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. స్పందించిన అధికారులు సంబంధించిన ప్రాంతానికి వచ్చి పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ నాయకులు బాబా ఫక్రుద్దీన్ వలి, మాజీ కార్పొరేటర్ ఏవీఎస్ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ చంద్రశేఖర్, స్థానికులు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో దయనీయ స్థితిలో అన్నదాతలు

**ఖరీఫ్ ప్రారంభమై 2 నెలలైనా 3.26 లక్షల ఎకరాల్లోనే పంటల సాగు**

**క్షేత్రస్థాయిలో వేధిస్తున్న ఎరువుల కొరత**

**చీనీ పంటకు గిట్టుబాటు ధర లేని దయనీయం**

**హెచ్ఎల్సీ నార్త్, సౌత్ కెనాల్‌కు నీరు విడుదల చేయాలి**

**ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి**

**వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్**

**రైతు సమస్యలపై కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మకు వినతిపత్రం అందజేత**



**అనంతపురం, ఆగస్టు 04 (రిపబ్లిక్ న్యూస్):** కూటమి పాలనలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా రైతులు పెద్ద ఎత్తున పంట నష్టపోయే పరిస్థితులు వస్తున్నాయని, అయినా ప్రభుత్వంలో చలనం లేదని మండిపడ్డారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఏ సీజన్‌లో పంట నష్టపోతే అదే సీజన్‌లో ఆదుకున్నారని, కానీ నేడు ఆ పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదన్నారు. రైతాంగ సమస్యలపై సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మకు వైసీపీ నాయకులతో కలిసి అనంత వెంకటరామిరెడ్డి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే..“ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అతివృష్టి, అనావృష్టి కారణంగా పెద్ద ఎత్తున జిల్లాలో రైతులు నష్టపోయారు. గత ఏడాది బీమా అందించలేదు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. ఈ ఏడాది కూడా ఖరీఫ్‌లో వర్షాలు కురవలేదు. జూన్, జూలై మాసాల్లో ఆశించిన వర్షాలు పడలేదు. రైతులు ఆశగా ఎదురుచూసినా ఫలితం లేకుండాపోయింది. జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 8.50 లక్షల ఎకరాలు ఉంటే కేవలం 3.26 లక్షల మాత్రమే వివిధ పంటలు సాగు చేశారు. జిల్లా వ్యాప్తంగా 38 శాతం మాత్రమే సాగు చేస్తే అవి కూడా ఎండిపోయే పరిస్థితికి వచ్చాయి. ఇప్పటికే కార్తెలన్నీ అయిపోయాయి. పల్లెల్లో దారుణ పరిస్థితులు ఉన్నాయి. జిల్లాలో ఉద్యాన పంటలు ఎక్కువగా ఉన్నాయి. అలాంటి చోట్ల కూడా బోర్లలో నీరు లేవు. చెట్లు ఎండిపోతున్నా పట్టించుకునే నాథులు లేరు. కేవలం మాటలకే పరిమితం అవుతున్నారు. ఎక్కడ చూసినా భూగర్భ జలాలు అడుగంటిపోతున్నారు. రైతులకు ధైర్యం చెప్పే పరిస్థితి లేదు ఎక్కడా కనిపించడం లేదు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా ప్రజాప్రతినిధులు సమీక్ష చేసిన పాపాన పోలేదు. ఆలస్యంగా వర్షాలు పడినా..ఒక వేళ వర్షాలు పడకపోయినా ఏం చేయాలన్న ఆలోచన చేయకుండా అందరూ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. బోర్ల కింద, హెచ్ఎల్సీ, హంద్రీనీవా కింద వరి, పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేసుకుంటే యూరియా, డీఏపీ లభించడం లేదు. యూరియా కొరత లేదని ఓ వైపు ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి అలా లేదు. ప్రైవేట్ వ్యాపారులు, అధికారులు కుమ్మక్కు కావడంతో యూరియా దొరడం లేదు. బస్తా యూరియాపై రూ.50 నుంచి రూ.150 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. కొన్ని చోట్ల కాంప్లెక్స్ ఎరువులు కొంటేనే యూరియా ఇస్తామని చెబుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మరోవైపు తుంగభద్ర డ్యాం పొంగిపొర్లుతోంది. శ్రీశైలం డ్యాం నుంచి నీరు సముద్రంలోకి వెళ్లిపోతోంది. నీరు పుష్కలం వస్తున్నాయని చెబుతున్నా ఇప్పటి వరకు హెచ్ఎల్ నార్త్, సౌత్ కెనాల్‌కు నీరు వదల్లేదు. ఆ నీరయినా వస్తే ఆయకట్టులో పంటలు సాగు చేయవచ్చు. భూగర్భ జలాలు కూడా పెరుగుతున్నాయి. ఉద్యాన పంటలు కాపాడుకునే అవకాశం ఉంది. అయినా దీని గురించి ఎవరూ ఆలోచించడం లేదు. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఏడాది కాలంలో 250 మంది ఆత్మహత్య చేసుకున్నారు. అనంతపురం జిల్లాలో 46 మంది ఆత్మహత్య చేసుకున్నారు. కానీ ఇంత వరకు రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించలేదు. రైతాంగం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. వాటిని పరిష్కరించని పక్షంలో రైతులతో కలిసి పోరాటం చేస్తాం” అని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. అదేవిధంగా రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచి ఎమ్మార్పీ ధరలకే విక్రయించేలా చూడాలని డిమాండ్ చేశారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో వలసలు ప్రారంభం కాకుండా గ్రామాల్లోనే ఉపాధి పనులు కల్పించాలని కోరారు. గత ఏడాదికి సంబంధించి రైతు భరోసా (అన్నదాత సుఖీభవ) డబ్బుల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. కేంద్రంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు ఏటా ఇస్తానన్న రూ.20 వేలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తొలగించిన 7 లక్షల మంది రైతులకు వెంటనే పెట్టుబడి సహాయాన్ని వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. చీనీ తోటలకు అనంతపురం జిల్లా ప్రసిది అని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 92 వేల ఎకరాల విస్తీర్ణంలో సాగు జరుగుతోందన్నారు. గతంలో టన్ను చీనీ రూ.40 వేలు పలుకుతుండగా ఇప్పుడు రూ.20 వేలకు మించడం లేదని పేర్కొన్నారు. చీనీ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా హెచ్ఎల్సీ, హంద్రీనీవా ద్వారా నీటి విడుదల జరుగుతున్న నేపథ్యంలో ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డ్ (ఐఏబీ) సమావేశం నిర్వహించి నీటి కేటాయింపులు చేయాలన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో వలసలు ప్రారంభం కాకుండా స్థానికంగానే గ్రామాల్లో ఉపాధి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఏరాశి నారాయణరెడ్డి, అనుబంధ విభాగాల జిల్లా ఇన్‌చార్జ్ ఉదయ్ కుమార్, రైతు విభాగం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేంద్రరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి భాస్కర్ రెడ్డి, వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి, సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, బిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జానీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ నీలం భాస్కర్, గ్రీవెన్స్ సెల్ శింగనమల నియోజవర్గ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, వైసీపీ నాయకులు చెన్నంపల్లి వెంకటరెడ్డి, కొత్తపల్లి నాగలింగారెడ్డి, పురుషోత్తం, శ్రీనివాసులు, సుంకిరెడ్డి, నారాయణస్వామి, కసిరెడ్డి కేశవరెడ్డి, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు పెన్షన్, ఉద్యోగ భద్రత కల్పించండి

### ఏపీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్

**జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఇంచార్జ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత**

**జర్నలిస్టుల సమస్యలను ఇంచార్జ్ కలెక్టర్ కు వివరించిన ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు**




**అనంతపురం, ఆగస్టు 04 (రిపబ్లిక్ న్యూస్):** ఏపీలో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కారించాలంటూ ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేస్తోంది. జర్నలిస్టు డిమాండ్స్ డేను పురస్కరించుకుని అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు రెండు జిల్లాల కలెక్టర్లను కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల్ని, వివరించారు. అనంతపురంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు షఫీ, ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజినేయులు ఆధ్వర్యంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇంచార్జ్ కలెక్టర్ శివనారాయణ శర్మను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేపటి రామాంజినేయులు మాట్లాడుతూ... జర్నలిస్టుల ఆరోగ్యబీమా కొనసాగిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలోని జర్నలిస్టుల తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలన్నారు. జర్నలిస్టుల ఇంటిస్థలాల కేటాయింపుతో పాటు జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, ఇతర సదుపాయాలపై మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. బీహార్ తరహాలో మన రాష్ట్రంలోని జర్నలిస్టులకు 15వేల పెన్షన్ పథకాన్ని అమలు చేయడంతో పాటు సమాచార శాఖను బలోపేతం చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పూర్తైనా ఇప్పటి వరకు అక్రిడిటేషన్లు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. 6వ తేదిన జరగబోయే క్యాబినెట్ సమావేశంలో ఈ అంశాలన్నింటినీ చర్చించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు..ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు జయప్రకాష్, డాక్టర్ సూర్య, వేణుగోపాల్, కోలుకొండ నాగేంద్ర, విజయ్ కుమార్, సుధాకర్, బన్సీలాల్, కేశవ, దాదాపీర్ , రాజారెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ




**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 04 (రిపబ్లిక్ న్యూస్):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు – 2025ను ఘనంగా నిర్వహించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు – 2025 పోస్టర్లను ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 01వతేదీ నుండి 07 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలును జిల్లాలో నిర్వహించాలన్నారు. తల్లి పాలకు మద్దతునిచ్చే స్థిరమైన వ్యవస్థలను ఏర్పాటు చేసి తల్లి పాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్యత ఇద్దామన్నారు. తల్లి పాలు బిడ్డ హక్కు అని, తొలి టీకా, జీవితానికి కవచం – ఆరోగ్యభవితకు బలమైన పునాది అని, తల్లి పాలు ఇవ్వడం వలన బిడ్డకే కాదు, తల్లికి కూడా శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా రక్షణ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, ఐసీడీఎస్ పీడీ నాగమణి, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ పాల్గొన్నారు.

## దళితుల స్మశాన వాటిక కబ్జా చేస్తున్నారు

### ఆర్డీఓను కలసిన జేఏసీ సాకే హరి



**శ్రీ సత్య సాయి, పెనుకొండ ఆగస్టు 04(రిపబ్లిక్ న్యూస్):** దళితులకు చెందిన స్మశాన వాటికను దౌర్జన్యంగా ఆక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జే ఏ సీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. సోమవారం పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్ ను దళిత బాధితులతో కలసి స్మశాన వాటిక కాపాడాలని సాకే హరి వినతి పత్రం అందజేశారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. సోమందేపల్లి మండలం మాగేచెరువు గ్రామంలో సర్వే నం 190-6లో 4,36సెంట్లు భూమి అనేక ఏళ్ల క్రితం దళితుల స్మశాన వాటికగా ఉందన్నారు. దీనిని కబ్జా చేయాలని దౌర్జన్యంగా కొంత మంది ఆక్రమించు కోవాలని ఏకంగా జేసిబీలతో చెట్లు పీకడానికి వచ్చారని దళితులు అడ్డుపోతే బెదిరిస్తున్నారన్నారు. వీరికి తాహశీల్దార్ వంతు పాడటం సరి కాదన్నారు. పైగా బీసీలకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వడానికి ఉత్సాహంగా ఉండడం అన్యాయమన్నారు. సెంటు భూమిలేని దళితులు తాహశీల్దార్ కి కనిపించలేదని ప్రశ్నించారు. దళితుల స్మశాన వాటికను ఎవరు కబ్జా చేయాలని చూసినా చూస్తూ ఊరుకోమన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో ఇప్పటికే అక్రమణలకు గురైన ఇల్లు స్థలాలు వ్యవసాయ భూములు స్మశాన వాటికలను కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు సుగమంచి శ్రీనివాసులు. దళిత సమాఖ్య నారాయణ. ఎమ్మెస్ ఎఫ్ రవికుమార్. గోపాలకృష్ణ శశి కుమార్. అనిల్. రామకృష్ణ. గ్రామస్తులు నరసింహులు. నాగప్ప. గోపాల్. గంగప్ప. శ్రీరాములు. మంజునాథ్. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పీఏబీఆర్ కు 11 టీఎంసీల నీటిని అందించి 49 చెరువులను నీటితో నింపాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి సీ జాఫర్ డిమాండ్**



**అనంతపురం, ఉరవకొండ ఆగస్టు 04(రిపబ్లిక్ న్యూస్):** కూడేరు పి.ఏ.బీ. ఆర్. 11 టీఎంసీలతో నీటితో నింపి ఉమ్మడి జిల్లాలోని 49 చెరువులకు నీళ్ల అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్. సిపిఐ జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు బి కేశవరెడ్డిలు అన్నారు. సోమవారం కూడేరులో సిపిఐ మండల కార్యదర్శి నాగేంద్ర ఆధ్వర్యంలో సిపిఐ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... పి ఏ బి.ఆర్ ద్వారా చెరువులు నింపడమే కాక చివరి ఆయకట్టువరకు కూడా నీటిని అందించాలని డిమాండ్ చేశారు. హంద్రీనీవా ప్రాజెక్టు రాయలసీమ జిల్లాలలోని ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు తాగునీరు ఇచ్చేటువంటి మహత్తరమైన పథకం కాలువను వెడల్పు చేసి పదివేల క్యూసెక్కులకు పెంచాలి . లైనింగ్ పనులు ఆపి చివరి ఆయకట్టుకు నీరు ఇవ్వాలన్నారు. కాలవలో పిచ్చి మొక్కలు మొలసి చివరి ఆయకట్టుకు వరకు నీళ్ల అందే పరిస్థితి లేదన్నారు. కాలువ పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. హంద్రీనీవా కాలువ ఉన్నా కూడా పంట కాలువలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుకోసం హంద్రీనీవా కాలువను పదివేల క్యూసెక్కులకు పెంచి. 40 టీఎంసీల నికరజలాలను ఉమ్మడి జిల్లాలోని 3,45,000 ఎకరాలకు సాగు త్రాగునీరు అందించాలని దీంతో చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో బోరుబావులు ఊట చెరువులు పుష్కలంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే లైనింగ్ పనులు చేపట్టాలన్నారు. ఖరీఫ్ సాగు ప్రారంభమై మూడు నెలలు దాటిపోతున్న ఇంతవరకు 3 లక్షల 39 వేల హెక్టార్ల సాగుకు అవకాశమున్న కేవలం 64,0105 హెక్టార్ల మాత్రమే సాగు చేశారన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని 20 వేల రూపాయలు ఒకే విడతలో జమ చేయాలన్నారు. ఎన్నికల ముందు ఒకే విడుదల జమ చేస్తారని హామీ ఇచ్చారన్నారు. అది మాత్రం జరగలేదన్నారు కేవలం మోడీతో కలిపి రూ. 5 వేలు జమ చేసిరూ. 7 వేల రూపాయలను రైతులకు అందజేశారన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించము అని చెప్పి నేడు బిగిస్తున్నారన్నారు. స్మార్ట్ మీటర్లు బిగింపును ఉపసంహరించుకోవాలని నేడు అన్ని విద్యుత్ సబ్ స్టేషన్ల ముందు జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి జె మల్లికార్జున. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెరుగుసంగప్ప. రైతు సంఘం మండల కార్యదర్శి రమణ మండల సహాయ కార్యదర్శి మలరాయుడు సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాములు వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు

## మృతి చెందిన ముగ్గురు హోంగార్డుల కుటుంబాలకు ఆర్థిక సాయం

**జిల్లా ఎస్పీ పి.జగదీష్ చేతుల మీదుగా చెక్కులు అందజేత -హోంగార్డులకు అభినందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ**







**అనంతపురం క్రైమ్, ఆగస్టు 04 (రిపబ్లిక్ న్యూస్):** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ ఏడాది జూన్ నెలలో వేర్వేరుగా అనారోగ్యంతో మృతి చెందిన ముగ్గురు హోంగార్డులకు జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐపీఎస్ సోమవారం ఆర్థిక సాయం అందించారు. అనంతపురం జిల్లాలో పని చేస్తూ మరణించిన లక్ష్మిరెడ్డి కుటుంబానికి తోటి హోంగార్డులు నుంచి ఒకరోజు వేతనం రూ. 5,11,200 మరియు గవర్నమెంట్ నుంచి బరియల్ చార్జెస్ కింద రూ. 10 వేల రూపాయలను అందజేశారు. అనంతరం శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన హోంగార్డు బి తిరుపాల్ నాయక్ కుటుంబానికి గవర్నమెంట్ నుంచి బరియల్ చార్జెస్ కింద రూ 10 వేలు. శ్రీసత్యసాయి జిల్లా హోంగార్డుగా పని చేస్తూ చనిపోయిన నరసింహులు కుటుంబానికి రూ. 10 వేలు గవర్నమెంట్ నుంచి బరియల్ చార్జెస్ కింద ఆర్థిక సాయం అందించారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఈ మొత్తాన్ని చెక్కుల రూపంలో జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్ లో శుక్రవారం అందజేశారు. ఈ డబ్బును వృథా చేసుకోకుండా పిల్లల,కుటుంబ అభివృద్ధికి వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. ఉమ్మడి జిల్లా హోంగార్డులు తమ గౌరవ వేతనంలో ఒక రోజు వేతనాన్ని ఇలా మృతిచెందిన సహచర హోంగార్డు కుటుంబాలకు అందజేయడం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు పవన్ కుమార్, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఈ నెల 4 నుంచి 13వ తేదీ వరకు నేషనల్ లెవెల్ మానిటర్ టీం పర్యటన

**నేషనల్ లెవెల్ మానిటర్ టీంకి ఆయా శాఖల అధికారులు అవసరమైన సహకారం అందించాలి**

**ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**








**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 04 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను పర్యవేక్షించేందుకు వచ్చిన కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నేషనల్ లెవెల్ మానిటర్ టీంకి ఆయా శాఖల అధికారులు అవసరమైన సహకారం అందించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఉన్న ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పర్యవేక్షణ కోసం వచ్చిన కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నేషనల్ లెవెల్ మానిటర్ టీం అధికారులు, డ్వామా, సంబంధిత శాఖల అధికారులతో ఇంచార్జి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 4వ తేదీ నుంచి 13వ తేదీ వరకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నేషనల్ లెవెల్ మానిటర్ టీం పర్యటన చేయనుందని తెలిపారు. నేషనల్ లెవెల్ మానిటర్ టీంకి క్షేత్రస్థాయిలో అవసరమైన వివరాలను ఆయా శాఖల అధికారులు అందజేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల పరిధిలో జరిగిన కార్యక్రమాలకు సంబంధించి లబ్ధిదారులతో మాట్లాడి విజయగాధల వివరాలను వారికి తెలపాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు, మండల, గ్రామ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జాతీయస్థాయి మానిటర్ టీంకి సహకారం అందించాలన్నారు. జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి ఆవ్వాస్ యోజన, జాతీయ సామాజిక సహాయక కార్యక్రమం, దయాల్ అంతోదయ యోజన , ప్రధానమంత్రి గ్రామ సరోవరం పథకం, పార్లమెంట్ ఆదర్శ్ గ్రామ యోజన , ప్రధానమంత్రి వ్యవసాయ సంజయ్ పథకం వాటర్ షెడ్ అభివృద్ధి, డిజిటల్ ఇండియా భూ రికార్డుల ఆధునీకరణ కార్యక్రమం, దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలు, గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామాల సర్వే మరియు మ్యాపింగ్ పథకాలను నేషనల్ లెవెల్ మానిటర్ టీం పర్యవేక్షణ చేయనుందని తెలిపారు. ఈనెల 13వ తేదీన జిల్లాలో పర్యటన ముగించుకుని క్షేత్రస్థాయిలో వారు గమనించిన విషయాలు, అంశాల గురించి ఇంచార్జి జిల్లా కలెక్టర్ కి తెలియజేస్తారు. ఈ సమావేశంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నేషనల్ లెవెల్ మానిటర్ టీం రీసెర్చ్ ఆఫీసర్ డా.జి.సాంబశివరావు, అసిస్టెంట్ రీసెర్చ్ ఆఫీసర్ సబ్బతి నవ్య, డ్వామా పిడి సలీం బాషా, జెడ్పి సీఈవో శివశంకర్, డిపిఓ నాగరాజు నాయుడు, హౌసింగ్ పీడి శైలజ, డిఆర్డిఏ ఎపిడిలు గంగాధర్, సత్యనారాయణ, సర్వే ఏడి రూప్ల నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# గౌరవరం హెడ్ రెగ్యులేటర్ నుంచి కంచల ఏటూరు మేజర్ కాలువలకు జల హారతి కార్యక్రమం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 4 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లాలోని గౌరవరం హెడ్ రెగ్యులేటర్ నుంచి కంచల ఏటూరు మేజర్ కాలువలకు నీటి విడుదల కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జల హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, రైతులకు సాగునీరు అందించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కాలువల నీటి విడుదలతో స్థానిక రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుం దని, పంటల ఉత్పాదకత పెరుగుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. నెట్టెం రఘురాం మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఈ కార్యక్రమం ఆ దిశగా ఒక ముఖ్యమైన అడుగు అని అన్నారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ, సాగునీటి సౌకర్యం రైతుల జీవనోపాధికి కీలకమని, ఈ ప్రాంతంలో వ్యవసాయ అభివృద్ధికి ఈ నీటి విడుదల కార్యక్రమం దోహద పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్పి యంత్రాంగం అధికారులు, లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, డిసి చైర్మన్లు, స్కిన్ ప్రెసిడెంట్లు, స్థానిక నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని, జలహారతిని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం రైతులకు నీటి సౌకర్యాన్ని మెరుగుపరచడంతో పాటు, ప్రాంతీయ వ్యవసాయ అభివృద్ధికి ఊతం ఇచ్చే ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది.

# దివ్యాంగులకు బ్యాటరీ సైకిల్లు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు 4 (రిపబ్లిక్ న్యూస్) :**ఈరోజు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జగ్గయ్యపేట నియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షులు వడ్డెపూడి ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో మచిలీపట్నం భారత్ హెవీ ఎలక్ట్రానిక్ కంపెనీ వారి సి ఎస్ ఆర్ నిధులతో స్వయం శక్తి విభిన్న ప్రతిభావంతుల నిర్వహణ లో జగ్గయ్యపేట శాసన సభ్యులు రాం తాతయ్య చేతులమీదుగా 25 ఎలక్ట్రికల్ బ్యాటరీ సైకిల్స్ పంపిణి చేయడం జరిగింది ఈ సందర్భంగా శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ ఈ బండ్లు ఇచ్చి సహాయం చేసి నందుకు భారత్ హెవీ ఎలక్ట్రానిక్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ బండ్లు తీసుకొని రావడానికి ఎంతగానో కృషి చేసిన నియో జకవర్గం దివ్యాంగుల అధ్యక్షు లు వడ్డెపూడి ఉమామహేశ్వర రావుని ప్రత్యేకంగా అభినందిం చారు %జూ%4 కార్యక్రమం లో దివ్యాంగులను భాగస్వాము లను చేస్తాను అని మాట ఇచ్చారు అలాగే దివ్యాంగులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు విషయం లో మొదటి ప్రాధాన్యత ఇస్తాము అని చెప్పారు ఇంకా జగ్గయ్యపేటలో ఎమ్ ఆర్ ఓ తో మాట్లాడి దివ్యాంగులకు స్థలం కేటాయించి కార్యాలయ%శీ% కట్టిస్తాను అని చెప్పారు నియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షులు వడ్డెపూడి ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ మచిలీపట్నం వెళ్ళడానికి అలాగే ఈ బండ్లు ఇక్కడి వరకు రావడానికి సహాయం చేసిన శాసన సభ్యులు తాతయ్య కి కృతజ్ఞతలు తెలిపారు, అలాగే దివ్యాంగుల వయో వృద్ధుల సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వి కామరాజు కి కూడా కృత జ్ఞతలు తెలియజేశారు బి హెచ్ ఈ ఎల్ కంపెనీ లాగా మన చుట్టుపక్కల ఇండస్ట్రీస్ కూడా తమ సి ఎస్ ఆర్ లో నుంచి కనీసం 2% దివ్యాంగుల అభివృద్ధి కి ఖర్చు చేసిన నియో జకవర్గంలో ఉన్న దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నిండు తాయి అని దీనికి మన శాసన సభ్యులు సహకరించవలసిన దిగా విన్నవించారు, భోజనాలు అందించిన శ్రీరాం సుబ్బారావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు గోపాల రావు, కట్టా వెంకట నరసింహా రావు, మైనేని రాధాకృష్ణ, కన్నె బోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, నకిరకంటి వెంకట్, సామినేని మనోహర్, కటికల అనిల్, గింజుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తిని పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా

### -ప్రతి ఇంటిపైనా జాతీయ పతాకం ఎగురవేయాలిలి

### జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు 4 (రిపబ్లిక్ న్యూస్)**
ఆజాదీకా అమృత్ మహోత్సావ్ లో భాగంగా ప్రతి ఒక్కరిలో దేశ భక్తిని పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. హర్ ఘర్ తిరంగా 2025 సందర్భంగా ప్రచార పోస్టర్ ను సోమవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో విడుదల చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రజలలో దేశ భక్తిని మరింతగా పెంపొందించేలా జిల్లా అంతటా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ నెల 8 వరకు పాఠశాల, అన్ని విద్యా సంస్థ లలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ భవనాలను అలంకరించడం విద్యార్థులకు తిరంగా రంగోలి, తిరంగా రాఖి మేకింగ్ వర్క్ షాప్స్, తిరంగా వేవ్స్ అండ్ ట్రెడ్స్ కార్యక్రమా లను నిర్వహించాలన్నారు. 9 నుండి 12వ తేదీ వరకు తిరంగా మహోత్సవ్ పేరుతో ప్రజా ప్రతినిధులు, వి.ఐ.పి లు పాల్గొ నేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వ హించడం జరుగుతుందని, ఇందులో స్థానిక ఉత్పత్తులతో డ్వాక్రా మహిళలతో తిరంగా కలర్ థీం తో ప్రత్యేక తిరంగా మేళా నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. హర్ ఘర్ తిరంగా సేల్ఫీ బూత్ లను ఏర్పాటు చేయడం, ఫోటోలను %www.harghartiranga.com% వెబ్సైటు నందు అప్లోడ్ చేయడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంద న్నారు. తిరంగా బైక్ ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించాలన్నారు. జిల్లాస్థాయి నుండి గ్రామ స్థాయి వరకు తిరంగా యాత్ర 13 నుండి 15 వ తేదీ వరకు ప్రభుత్వ భవనాల ను, పాఠశాలలను, హోటళ్ళ ను, వంతెనలు, డ్యాం లను విద్యుదీకరించి, అలంకరించి జాతీయ జెండాలను ఎగుర వేయడానికి సిద్ధం చేయాల న్నారు ఈ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయ వంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. పోస్టర్ విడుదల కార్యక్ర మంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డి ఆర్ ఓ ఎం.లక్ష్మీ నరసింహం, యువజన సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు, డి ఎం అండ్ హెచ్ ఓ ఎం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# సత్య సాయి సేవా సమితి వారి శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సౌమ్య




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 4 (రిపబ్లిక్ న్యూస్)**
సత్య సాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించబడు తున్న సేవా కార్యక్రమాలు చిర స్మరణీయంగా నిలుస్తున్నాయి. ఈ క్రమంలో సమాజానికి ఉప యుక్తమైన నైపుణ్యాలను అందించాలనే సంకల్పంతో, జ్యూట్ బ్యాగ్ తయారీ ప్రింటింగ్ ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారం భించారు. ఈ శిక్షణ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, సోమవారం సత్య సాయి సేవా సమితి కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ఇలాంటి శిక్షణా కేంద్రాలు యువతకు ఆత్మనిర్భరత సాధించడానికి దోహదపడ తాయి. పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా ఉండే జ్యూట్ బ్యాగుల తయారీ ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగు తాయి," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు, సేవా కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉచిత శిక్షణ ద్వారా మహిళలు యువతకు నూతన అవకాశాలు లభించ నున్నాయి. ఇది స్థానిక సమాజ అభివృద్ధికి తోడ్పడే అనుబంధ చర్యగా భావించబడుతుంది. సత్యసాయి సేవా సమితి ఎల్లప్పుడూ నిస్వార్థ సేవకు మారుపేరు. ఈ శిక్షణ కేంద్రం ప్రారంభం ద్వారా వారి సేవా యాత్రకు మరో గొప్ప మెట్టు చేర్చారు. పేదరిక నిర్మూలన (పూర్ టు రిచ్) రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆంధ్ర రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా %ూ%4 విధానానికి శ్రీకారం చుట్టారు దానిని సత్యసాయి సేవా సమితి వారు సృజనాత్మక సద్గుణంతో ఇద్దరు పేద విద్యార్థులను మార్గ దర్శకులుగా దత్తత తీసుకోవడం జరిగినది ఈ విధానాన్ని ప్రోత్స హిస్తూ సమాజంలో ప్రతి ఒక్క రికి ప్రేరణత్మకంగా నిలిచిన సత్యసాయి సేవా కమిటీ సభ్యులను పేరుపేరునా మన స్ఫూర్తిగా అభినందించిన తంగిరాల సౌమ్య. త్వరలో నూతనముగా పెళ్లి చేసు కోనున్న పేద నూతన వధూ వరులు సతీష్, ఆకాంక్ష సత్యసాయి సేవా సమితి వారి ద్వారా 40,000 రూపాయల ఆర్థిక సహాయం గృహోపకరణ సామగ్రిని కమిటీ సభ్యులు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేతుల మీదు గా వారికి అందజేయడం జరిగి నది. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్పర్సన్ మండవ కృష్ణ కుమారి, మహిళలు సత్యసాయి సేవా సమితి కమిటీ సభ్యులు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కాబోయే వధూవరులను ఆశీర్వదించిన మొండితోక జగన్మోహనరావు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 4 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మండలం లింగాల పాడు గ్రామంలో గ్రామ పార్టీ సీనియర్ నాయకులు వేమవరపు దానియేలు మనుమడు గణేష్ వివాహానికి ముందు నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలసి వారి నివాసనికి వెళ్లి పెళ్లి కుమార్తె, కుమారులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## వీరయ్య చౌదరి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సామినేని దంపతులు.




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు 4 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణం, సీఎం రోడ్డు నందు వత్సవాయి మండలం పాత వేమవరం గ్రామానికి చెందిన జనసేన నాయకులు మాదాల వీరయ్య చౌదరి నూతన గృహప్రవేశం కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన వ్రతం పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను వారి సతీమణి సామినేని విమలభాను అనంతరం చౌదరి కి నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేసి వారికి నూతన వస్త్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిపాల విశిష్టతను చాటి చెప్పండి

## చనుబాలుకు మించిన ఔషధం లేదు --జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు 4 (రిపబ్లిక్ న్యూస్)**
పుట్టిన నాటి నుండి తల్లి పాలు ఇవ్వడం బిడ్డ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం అని చనుబాలుకు అవసరమైన ఔషదం మరోకటి లేదనే విషయాన్ని ప్రజలలో అవగాహన కల్పించేలా వారోత్సవాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ వరకు నిర్వహించ నున్న తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ పింగళి వెంకయ్య సమావేశ మందిరం లో వారోత్సవాల పోస్టర్ ను విడుదల చేసారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ పుట్టిన నాటి నుండే బిడ్డకు తల్లి చనుబాలును తప్పక అందించాలన్నారు. తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమాన మని రోగనిరోధక శక్తి అధికంగా ఉండే తల్లి పాలు బిడ్డ ఆరో గ్యానికి ఎంతో శ్రేయస్కరమ న్నారు. తల్లిపాలపై అవగాహన కల్పించేందుకు నిర్వహించే వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. పాలు యివ్వటం వల్ల మహిళలలో సౌందర్యం తగ్గుతుందనే అపోహను తొలగించాలన్నారు. తల్లిపాలలో ఉండే పోషకాలు తల్లి బిడ్డ ఎదుగుదలపై ప్రభావం చూపుతుందన్నారు. తల్లిపాలు మాత్రమే నవజాత శిశు వులకు అయోడిన్ పొందేందుకు ఏకైక మార్గమన్నారు. శిశుమరణాలు, మెంటల్ రిటార్డేషన్, కుంగిపో యిన ఎదుగుదల ఎండిమిక్ గాయిటర్ హైపోథైరాయిడిజం మొదలైన వాటి ప్రమాదం నుండి తల్లిపాల ద్వారా మాత్రమే రక్షణ లభిస్తుందని తెలియజేయాల న్నారు. తల్లిపాలు విశిష్టతను చాటిచెప్పేందుకు వైద్యుల ద్వారా గర్భిణీలకు, బాలింత లకు అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలలో ర్యాలీలు, గృహ సందర్శనలు, గర్భిణీలకు సాముహిక సీమంతాలు, పోష్టికాహార పంపిణీ, ఆరోగ్య పరీక్షలు, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ డిఆర్ఓ ఎం.లక్ష్మి నరసింహం, జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి ఎస్ కె రుక్సానా డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ ఎం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ కు 147 వినతులు

### నిర్ణీత గడువులోగా అర్జీలకు పరిష్కారం చూపాలి -జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ



**విజయవాడ ప్రతినిధి, ఆగస్టు 4 (రిపబ్లిక్ న్యూస్)**ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అందే వినతులకు నిర్ణీత గొడవలోగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా ప్రజల నుండి వినతులను స్వీకరించారు. తొలుత పిజిఅర్ఎస్ ఆర్జీల పరిష్కారం పై శాఖల వారిగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో నమోదయ్యే అర్జీలు పెండింగ్ లేకుండా సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. అధికారులు ప్రతి రోజు పిజిఅర్ఎస్ పోర్టల్ లాగిన్ అయి వారి శాఖకు సంబందిం చిన వినతులను చూడాలని, అలాగే రీ ఓపెన్ కేసులు కూడా పూర్తిగా విచారణ జరిపి ముగిం చాలని తెలిపారు. అర్జీలను అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అధికారులు అర్జిదారులతో మర్యాదగా మాట్లాడాలని, సవివరమైన ఎండార్సుమేంట్ ఇవ్వాలని, గడువు లోపలే వినతులకు పారదర్శక, నాణ్యమైన సమాధానాలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో మొత్తం 147 అర్జీలు అందగా, రెవిన్యూ శాఖకు అత్యధికంగా 32 వినతులు అందాయన్నారు. పోలీస్ శాఖకు 23, విద్యాశాఖకు 21, ఎంఏయుడి14, పంచాయతీరాజ్ 11, వైద్య ఆరోగ్యశాఖ 9, ఏపీఎస్ డబ్ల్యూఆర్ఐఎస్ కు 4, ఏపీ సిపిడిసిఎల్ 3, డిజబుల్డ్ వెల్ఫేర్ 3, ఎంప్లాయిమెంట్ 3 జిఎస్డబ్ల్యూఎస్ 3 స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ 3 సివిల్ సప్లై 2, ఇరిగేషన్ 2 మార్కెటింగ్ 2, సోషల్ వెల్ఫేర్ 2, ట్రెజరీ 2 తో పాటు వ్యవసాయ, ఏపీఎస్ఆర్టీసీ, డిఆర్డిఏ, మైనార్టీ వెల్ఫేర్, ఆర్ డబ్ల్యు ఎస్, పొల్యూషన్ కంట్రోల్, ఎస్ఇ పులిచింతల, సర్వే శాఖలకు ఒక్కొక్క అర్జీ నమోదు అయ్యాయని కలెక్టర్ డా.లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ ఎం. లక్ష్మీనరసింహ, డిఆర్డిఏ పిడి ఏ ఎన్ వి నాంచారరావు, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి జి, జ్యోతి ఉన్నారు.

## వాట్సాప్ గవర్నెన్స్ (మన మిత్ర యాప్) పై ప్రతినెల 5వ తేదీన అన్ని గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో అవగాహన ర్యాలీలను నిర్వహించాలి

### :జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు 4 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రతినెల 5వ తేదీన అన్ని గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర యాప్) పై అవగాహన ర్యాలీ లను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ ఎంపీడీవో లు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశం మందిరం లో సోమవారం డిజిటల్ సేవల లో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర యాప్) ప్రజల చేతి లో ప్రభుత్వం అనే పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ ను తీసుకు రావడం జరిగిందని, దీనిలో భాగంగా 26 శాఖలకు చెందిన 530 కు పైగా సేవలు ప్రతి పౌరు నికి అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. మనమిత్ర వాట్సాప్ 95523 00009 అనే నంబర్ పై అవగాహన కల్పించా లన్నారు. మనమిత్ర – వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ ఈ నెల 5వ తేదీ మంగళవారం నుండి ప్రతి నెల 5వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో ర్యాలీ లను నిర్వహించాలని, ఒకవేళ ఆరోజు సెలవు రోజైతే మరుసటి రోజు నిర్వహించాలన్నారు. అవగాహన ర్యాలీలలో విఆర్వో లు, విలేజ్ సర్వే అసిస్టెంట్లు, వార్డు రెవెన్యూ సెక్రటరీలు పాల్గొ నాలని, అలాగే అగ్రికల్చర్, హార్టి కల్చర్, సెరికల్చర్, ఫిషరీస్ అసిస్టెంట్లు వార్డ్ హెల్త్ సెక్రటరీలు, ఏఎన్ఎంలు కూడా ఈ ర్యాలీలో పాల్గొని అవగాహన కల్పించాలని, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రతినెల 5వ తేదీ నిర్వహించే ర్యాలీలపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశా ఆదేశించారు. పోస్టర్ విడుదల కార్యక్రమములో గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి జ్యోతి, డిఆర్ డిఏ పిడి. ఏఎన్వి నాంచారరావు, ఉన్నారు.

# గర్జించిన మాలలు –దద్దరిల్లిన కుప్పం

**"నీలి జన సముద్రమై కదిలిన రాజ్యాంగ పరిరక్షన యాత్రని నిలువరించే కుట్రలో విఫలమైన మనువాదులు "**

**" కోర్ట్ అనుమతితో యాదవిధిగా కొనసాగనున్న మాలల జయత్ర యాత్రా"**

**: మాల ఉద్యోగుల సంగం రాష్ట్ర అధ్యక్షులు తుళ్ళిబిల్లి అశోక్ బాబు**






**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 4 జులై ( రిపబ్లిక్ న్యూస్ ):** నిన్న 3 ఆగష్టు "చిత్తూరు జిల్లా లోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నియోజక వర్గం ఆయనటువంటి కుప్పంలో మాల ఉద్యోగులు సంగం ఆధ్వరియంలో అట్ట హసంగా మాల ఉద్యోగస్తులు మాల ఉద్యమ కారుల తో రాజ్యాంగ పరిరక్షణ యాత్రా మాజీ ఎంపీ చింత మోహన్ గారి చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. రాష్ట్రం నలుమూలల నుంచి దాదాపు 500 మంది పైచిలుకు మంది, బులుగు రంగు జండా చెత్త పట్టి, బులుగు జెండాల రెపరెపల మధ్య అంబేద్కర్ గారి పాటలు తో ఉత్సాహంగా, నాయకుల ఉపన్యాసాలతో ఉద్రూతలూగిస్తూ దాదాపు మూడు కిలోమీటర్లు వరకు ఊరేగింపుగా సాగారు. ఈ యాత్ర కుప్పం నుంచి ఇచ్చాపురం వరకు... రాజ్యాంగ పరిరక్షణ మహా పాదయాత్ర కొనసాగానుంది, 'అనేది అందరికి విధితమే. రాష్ట్రం నలుమూలల నుండి, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఎస్సీ ఉద్యోగులు, దళిత సంఘాల నాయకులు కుప్పం కు భారీగా తరలిరావడం, కుప్పం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గ కావడంతో, ఈ పాదయాత్ర ప్రాముఖ్యత సంతరించుకొంది కేంద్ర మాజీమంత్రి చింతామోహన్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించడం మరో కోసమేరుపు . మాజీ మంత్రి చింతా మొహజ్ మీడియా తో మాట్లాడుతూ, ఈ పాదయాత్ర విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా, త్రికరణ శుద్ధిగా కోరుకుంటున్నట్లు ఆకాంక్షించారు. దీనికి తోడు "దళితుల ఐక్యత వర్ధిల్లాలి" "రాజ్యాంగాన్ని కాపాడాలి" "జై భీమ్" నినాదాలతో కుప్పం దద్ధరిల్లింది. మీడియాతో చింతామోహన్ మాట్లాడుతూ దళితులందరూ కన్నీటితో, కష్టాల్లో ఉన్నారు, గతంలో ఎప్పుడూ కనపడని ఆందోళన నేడు ఎస్సీల్లో కనిపిస్తోంది. ముఖ్యంగా ప్రస్తుత పాలనలో అంటరానితనం, అణిచివేత స్పష్టంగా కనిపిస్తోంది అన్నారు . అన్యమతం పేరుతో ఒక నిరుపేద ఎస్సీ మహిళను ఉద్యోగం నుంచి తీసివేయడం లాంటి సంఘటనలు, భారత లౌకిక రాజ్యాంగానికి సవాలుగా మారింది అన్నారు, వర్గీకరణను అందరూ వ్యతిరేకిస్తున్నారు. బిజెపి పాలనలో అరాచకం స్పష్టంగా ఉంది.

అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం వల్లే, నేడు భారతదేశంలో అన్ని కులాలు, అన్ని మతాలు, అన్ని ప్రాంతాలు, అన్ని భాషల ప్రజలు కలిసి జీవిస్తున్నారు అందుకే భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయుడిపై ఉంది. ఎస్సీ మాల ఉద్యోగులు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ బాబు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుదర్శన్, చెన్నకేశవులు మాట్లాడుతూ, బిజెపి పాలనలో భారత రాజ్యాంగానికి పెను ముప్పు ఏర్పడిందన్నారు.

దళితులపై దాడులు,అత్యాచారాలు, హత్యలు పెరిగిపోయిందన్నారు.

ప్రశ్నించిన ప్రతి ఒక్కరిపై కేసులు పెట్టి, జైల్లో వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిగా వ్యతిరేకంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. ఎస్సీల జనాభా పెరిగిందని, పెరిగిన జనాభాకు అనుగుణంగా, దళితులకు 20% రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.

కుంటి సాకుతో యాత్రకు అడ్డుపడిన డి. ఎస్. పి పార్థసారథి,: కుప్పం నుండీ పీ.ఇ.ఎస్. మెడికల్ కాలేజీ వరకు మూడు కిలోమీటర్ సాగిన యాత్రా అనంతరం, భారీ ప్రజా కథలికలు ఉన్నందునా ఘర్షణలు ఎద్రయ్యే అవకాశం ఉందంటూ డి.ఎస్.పి పార్థసారథి యాత్రకి అనుమతిని నిరాకరిస్తూ, నాయకుల్ని ముందుకు సాగనియ్యకుండా భారీ పోలీస్ సబ్బంది తో అడ్డుకోవడం జరిగింది, దీనితో నిర్వాహకులు యాత్రని ముందుకు కొనసాగ్గించకుండా అర్ధాంత్రంగా యాత్రకు విరామం ఇవ్వవలసి వచ్చింది, అయినప్పటికి రాత్రి పది గంటలకు కోర్ట్ అనుమతి సాధించడం తో రాజ్యాంగ పరిరక్షణ యాత్రన్ని మళ్ళీ యాదవిధిగా ఆపిన చోటు నుండే కొనసాగించే నిర్ణయం తీసుకోబడింది, తదుపరిగా తమ పాదయాత్రకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి అడ్డంకులు, అవరోధాలు కల్పించకుండా, పూర్తిస్థాయిలో సహకరించాలని మాల నాయకులు విజ్ఞప్తి చేశారు.

ఆయా జిల్లాల్లో పాదయాత్ర ప్రవేశించినప్పుడు, స్థానిక ఎస్సీ నాయకులు, విద్యార్థులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి యాత్రని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రాజకీయాలకు అతీతంగా సాగుతున్న పాదయాత్రకు అన్ని పార్టీల్లోని మాల ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు సంఘీభావం ప్రకటించాలని కోరారు. పార్టీలు, జెండాలు, అజెండాల పక్కనపెట్టి, ఐక్యత చాటాల్సిన సమయం వచ్చిందన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్ బాబు, యమలా సుదర్శన్, అన్నవరపు కిషోర్, చెన్నకేశవులు, కులాయప్ప, మహానంది. వెంకట్, దుగ్గాని జయరాం, ప్రకాష్, తాళ్లపాక దాము తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో కదంతొక్కిన జర్నలిస్టులు

**-ఫెడరేషన్ ఆధ్వర్యంలో డిమాండ్స్ డే**

**-కలెక్టరేట్ ఎదుట రాస్తారోకో, నిరసన**

**-జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని నినాదాలు**

**-కలెక్టర్ కు వినతిపత్రం అందజేత**






**కాకినాడ కలెక్టరేట్ 4 జులై ( రిపబ్లిక్ న్యూస్ ):** జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాకినాడలో జర్నలిస్టులు కదం తొక్కారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) పిలుపు మేరకు సోమవారం డిమాండ్స్ డే నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు కలెక్టరేట్ కు చేరుకొని అక్కడ నిరసన వ్యక్తం చేసి రాస్తారోకో చేపట్టారు. రాస్తారోకో సమయంలో ట్రాఫిక్ ఎక్కువగా చేరుకోవడంతో అక్కడ ఉన్న పోలీసులు జర్నలిస్టులను సమన్వయం చేస్తూ ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నిరసన తెలియజేయాలని తెలపడంతో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం కలెక్టర్ షన్మోహన్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్ రాజ్, కార్యదర్శి ముమ్మిడి లక్ష్మణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల పట్ల ప్రభుత్వాల వైఖరి మారాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తామని జీఓలు విడుదల చేస్తూ దానిని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు. చివరికి అక్రిడిటేషన్లు ప్రతీ ఏడాది ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారన్నారు. అనేక రాష్ట్రాలలో సీనియర్ జర్నలిస్టులకు ఫెన్షన్ సదుపాయం ఇస్తున్నందున ఇక్కడ కూడా వెంటనే అమలు చేయాలని, ఇప్పటికైనా జిల్లాలోని జర్నలిస్టులు అందరికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, వెంటనే అక్రిడిటేషన్ల జీఓ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా నాయకులు ఎండి అధికార్, జి. శోభన్ బాబు, డి శ్రీధర్, పుర్రే త్రినాధ్, వల్లూరి నానాజీ, బాబీ, సత్తిబాబు, వాసంశెట్టి శ్రీనివాస్, జగ్గంపేట నియోజకవర్గ అధ్యక్షులు వీరభద్రరావు, కార్యదర్శి పండు, పిఠాపురం నియోజకవర్గ అధ్యక్షులు సత్య, పెద్దాపురం నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి, తుని నియోజకవర్గ నాయకులు బి. ప్రవీణ్, పడాల ప్రసాద్, లోవరాజు, తాళ్ళరేవు నాయకులు మల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నాయకులు మద్దతు... ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) చేపట్టిన డిమాండ్స్ డే కు వైసిపి జిల్లా నాయకులు మద్దతు ప్రకటించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు సంక్షేమంపై అంతా తయారు చేశారని, కానీ మరలా వైసిపి ప్రభుత్వం రాకపోవడంతో కనీసం తయారు చేసిన ఫైల్ ను చూసేందుకు కూటమి ప్రభుత్వానికి సమయం లేకపోవడంతో జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని, జర్నలిస్టుల న్యాయపరమైన డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని జర్నలిస్టుల ఆందోళనకు వైసీపీ తరపున మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. మద్దతు ప్రకటించిన వారిలో వైసిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా, మాజీ ఎంపీ వంగా గీతవిశ్వనాథ్, మాజీ మంత్రి తోట నరసింహం, మాజీ ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, దవులూరి దొరబాబు కాకినాడ సిటీ వైసిపి నాయకులు ఉన్నారు.

## శాంతిపురం మండలం (రెవిన్యూ) డాంకు మాకనపల్లి స్మశాన భూమిని కబ్జా గురి

**మాకు న్యాయం చేయండి అంటున్న బాధ్యతలు శ్రీనాథ్ చెట్టి**

**శాంతిపురం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 4**

**శాంతిపురం మండలం తాసిల్దార్** వారి దివ్య సముఖమునకు శాంతిపురం మండలం అబ్బ కల దొడ్డి గ్రామంలో ఉండు వైశ్య కులస్తులు చెందిన వారు


అయ్యా ! మా గ్రామునకు వైశ్య కులస్తులు మరణించిన వారికి శాంతిపురం మండలం చెందిన 67 డాంకు మాకునపల్లి తన్నే డాఖల నందు పుంజా సర్వే నంబరు 13 7/4 నందు ప్రక్కన వుండు స్మశానం భూమి కలదు

అటువంటి స్మశానం భూమిని %DKT% పట్టా భూమిగా ఉన్న దని తెలిపి నారు కాబట్టి ఇంతకు మునుపు పూర్వికులు స్మశానానికి కేటాయించి స్థలమును మరొకరు కబ్జా కు పాల్పడుతున్నారు కావున దీనికి సంబంధించిన



అధికారులు పరిశీలించి మా స్మశాన భూమిని మాకు ఇప్పించాలని మనవి చేస్తున్నాము కాబట్టి ఆ భూమిని స్మశానమునకు కేటాయించవలసినదిగా కోరి ప్రార్థనా

ఇట్లు తు- సావిత్రమ్మప- శాంతిపురం చౌక్ రోడ్డుఉ- నారాయణప్పద- జయరాం రెడ్డి



## ప్రత్యేక అలంకారములో అమ్మవారు



**పుంగనూరు ప్రతినిధి, 04 ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)** పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయంలో శ్రావణ సోమవారం సందర్భంగా ప్రత్యేక అలంకారంలో అమ్మవారు. పూలు మరియు కారణాలతో అత్యంత వైభవంగా అమ్మవారిని అలంకరించారు. మహిళలు ఉపవాస దీక్షలతో ఆలయం వద్దకు చేరుకొని ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం ఈవో ఏకాంబరం పర్యవేక్షణలో తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్)





**కుప్పం, (రిపబ్లిక్ న్యూస్) ఆగస్ట్ 4** ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కడ) ఆధ్వర్యంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడింది. ఈ సమావేశానికి కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వికాస్ మర్మత్, ఐఏఎస్ గారు నేతృత్వం వహించారు మరియు వివిధ శాఖల మండల, డివిజనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పింఛన్లు, భూమి సమస్యలు, ఉద్యోగ సమస్యలు, ఆరోగ్య సమస్యలు తదితర ప్రజలనుండి అభ్యర్థనలు స్వీకరించబడ్డాయి. సమస్యలను వినతిపత్రాల రూపంలో తీసుకుని సంబంధిత శాఖలకు పంపించారు.అనంతరం అధికారులకు పలు సూచనలు జారీ చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ %ఖా+=ా% కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అనేక సమస్యలుస్వీకరించుచున్నామని సాధ్యమైన వాటిని వెంటనే పరిష్కరించాలని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలలో పెండింగ్లో ఉన్న అర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక దిష్టి సారించాలన్నారు. ప్రతి అర్జీని నిర్ణీత గడువు లోపల పరిష్కరించాల్సి ఉంటుందని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వికాస్ మర్మత్, ఐఏఎస్ గారు తెలిపారు.

## మాజీ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిథున్ రెడ్డి బెయిల్ విషయం మరియు మణింద్రం, ఉప ఎన్నికల తీరును వివరిస్తున్న వైసిపి నాయకులు పిఏ మురుగేష్

**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 4**



ఈ రోజు అనగా మాజీ మంత్రి వర్యులు శ్రీ పెద్ది రెడ్డి రామచంద్ర రెడ్డి గారిని రామకుప్పం మండలం లోని మండల కన్వినర్ బాబురెడ్డి భరత్ గారి పిఏ,మురుగేష్ ఎక్స్ ఎంపీపీ సుబ్రమణ్యం మండల కో కన్వినర్ చంద్రారెడ్డి గారు కుప్పం ఇంచార్జ్ భరత్ గారి సహకారం తో మర్యాద పూర్వకం గా కలసి రాజంపేట ఎంపీ శ్రీ పెద్ది రెడ్డి మిథున్ రెడ్డి గారి బెయిల్ విషయం మరియు మణే ద్రం ఉపఎన్నిక జరిగిన తీరును వివిరించడం పెద్ద రెడ్డి గారు ఇలా చెప్పారు 2029 జరగబోయే ఎన్నికల్లో మన వైసీపీ పార్టీ ఘన విజయం సాధిస్తుంది తర్వాత విచారణ జరిపిద్దాం అంతవరకు వైసీపీ క్యాడర్ తొందర పడకండి అంటూ నాయకులకు మనోధైర్యం,కల్పించారు .

## కుప్పం నియోజకవర్గం లో సింగిల్ విండ్, చైర్మన్ ఎన్నిక





**శాంతిపురం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 4:**రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో శాంతిపురం మండలం మరియు రామకుప్పం మండలం సింగల్ విండో బ్యాంక్ చైర్మన్లుగా నియమింపబడ్డ ఎస్ గోపాల్ , ఎస్ మహమ్మద్ రఫీ మరియు డైరెక్టర్లుగా అంజప్ప, సురేష్,దాము, హరి కమార్ లు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ %ొా%కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గారు, మరియు కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్..APSRTC ఉపఅధ్యక్షులు శ్రీ పి ఎస్ మునిరత్నం గారు మరియు మండల పార్టీ అధ్యక్షులు మరియు క్లస్టర్ ఇంచార్జిలు మరియు యూనిట్ ఇంచార్జిలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## పని చేయాలంటే 5జి ఫోన్ లు ఇవ్వండి

**పాత ఫోన్లు మీరే తీసుకోండి - అంగనవాడి టీచర్స్ డిమాండ్**

**మూకుమ్మిడిగా సిడిపిఓ కార్యాలయం వద్ద ఫోన్ ఇచ్చివేసిన అంగన్వాడీలు**





**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 4** రాష్ట్ర ప్రభుత్వం రకరకాల యాప్ లు పేరుతో అంగనవాడి లపై పని భారం పెంచుతూ గత హామీలను విస్మరించడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం జిల్లాలో అంగన్వాడీలు పాత ఫోన్లో అన్ని సిడిపిఓ కార్యాలయం వద్ద తిరిగి ఇచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా కుప్పం ప్రాజెక్టులో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ప్రాజెక్ట్ అధ్యక్షురాలు కె.ప్రమీల మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న పనులు నెట్వర్క్ లేక ఎలాంటి పనులు చేయలేకపోతున్నామని దీంతో లబ్ధిదారులు రోజు పని పోగొట్టుకొని అంగన్వాడీలపై దురుసుగా ప్రవర్తించే పని చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం లక్ష్యం నెరవేరాలంటే 5జి సిమ్ములు ట్యాబులు ఇస్తే పని చేస్తామని పాత ఫోన్లన్నిటిని మీరే తీసుకోండి మాకు అవసరం లేదని కార్యాలయాల దగ్గర ఇచ్చి వేయడం జరిగింది. ఈ విషయాన్ని అధికారాంతరంగానికి ముందుగా తెలియజేయడం జరిగిందన్నారు అధికారులు ఎవరూ కార్యాలయాల దగ్గర లేకుండా వెళ్ళిపోయినప్పటికి అంగన్వాడీలు కార్యాలయం దగ్గర ఫోన్లు తిరిగి చేయడం జరిగింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కొత్త పోన్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోరాటానికి పిలుపునిచ్చినప్పుడే అంగన్వాడీ లు గుర్తుకు వస్తారా అని ప్రశ్నించారు. దీంతో పాటు ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు ఎన్ని రకాలుగా ఒత్తిడి చేసినా అంగన్వాడీలు ఫోన్లు తిరిగి ఇచ్చేసారంటే సమస్య ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికైనా సమస్య పరిష్కారం చేయకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు

# జగన్నాథ్ పూర్ కి బస్సు తిరిగి ప్రారంభించుటకు వినతి పత్రం




**రాయికల్ రురల్ , ఆగస్ట్ 04(రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జగన్నాథ్ పూర్ గ్రామం కు బస్సు తిరిగీ ప్రాంబిచుటకు వినతి పత్రం జిల్లా కలెక్టర్ జగిత్యాల గారికి ఇవ్వడం జరిగింది. ఈరోజు గ్రామం లోని పటేల్,యువత ,ఆదివాసుల సమాస్యల పైనా మరియు బస్సు రాకుంటే మేము ఎదుర్కునే సమస్యల పైనా ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ గారితో మట్లాడము జరిగింధి. అనతరం స్పదించి RTC డిపో మేనేజర్ గారిని పిలిచిమాట్లాడటం జరిగింది. 05.08.25 నుండి బస్సు కొత్తపేట,వి.వి. రావుపెట్ నుండి జగన్నాథ్ పుర్ వస్తుంధి అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జగన్నాథ్ పూర్ పటేల్. పెందూర్ సుధాకర్. ఆత్రం సత్యం రాజ్. కనక వెంకటేష్. పంద్రం ఈశ్వర్. తుమర సందీప్. కోట్నాహాక అశోక్. పంద్రం మధు. ఆత్రం నర్సింగ్. కనక లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ




**రాయికల్ రురల్ , ఆగస్ట్ 04**
రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలో బొమ్మెన నాగరాణి కి మంజూరు అయిన ఇందిరమ్మ ఇంటికి ఈరోజు ఇందిరమ్మ కమిటీ సభ్యులు భూమిపూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజరెడ్డి, మాజీ ఎంపీటీసీ తలారి నాగమణి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తలారి రాజేష్, బేతి రాధ..నాయకులు బొమ్మెన బాబు, లింగంపల్లి లక్ష్మణ్, సూరత్, మల్లయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశ శుభకార్యంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి



**రాయికల్ రురల్ ఆగస్ట్ 04 (రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో వినయ్ గారి బాబాయ్ పరమేశ్వర్ గారి నూతన గృహప్రవేశ శుభకార్యంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగిరెడ్డి , నాయకులు ఎంబరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## కన్నీళ్లు పెట్టుకున్న సంగారెడ్డి జిల్లా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి



**సంగారెడ్డి ఆగస్టు 05రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి నియోజకవర్గంకొండాపూర్ మండలం మల్కాపూర్లోని ఓ గార్డెన్లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. 2017 సంవత్సరంలో రాహుల్ గాంధీ సభ కోసం సీనియర్ నాయకుడి భూమిని అమ్మిచ్చి సభ ఏర్పటు చేశామని కన్నీళ్లు పెట్టుకున్నారు. నాయకులు జగ్గారెడ్డిని సముదాయించే ప్రయత్నం చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణం భూమి పూజలో పాల్గొన్న మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జక్కుల సాగర్





**రాయికల్ రురల్ , ఆగస్ట్ 04 (రిపబ్లిక్ న్యూస్):**రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో బొల్లె చిన్నయ్య మరియు గుండోజీ రాజేందర్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఈరోజు వారు ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు పోసుకోవడం జరిగింది.... ఈ సందర్భంగా మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జక్కుల సాగర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరపున మరియు నా తరుపున సీఎం రేవంత్ రెడ్డి గారికి మరియు మాజీమంత్రి వర్యులు జీవన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు చెప్తూ చాలా రుణపడి ఉంటాను.....
ఈ కార్యక్రమంలో రాయికల్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు జక్కుల సాగర్ గారు మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు......

# ఉమెన్ లీడర్ షిప్ నేషనల్ అవార్డుకు ఎంపికైన మ్యాకల సాయిశ్వరీ




**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 04 (రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోషియేషన్ (ఏఐటీయూసి) రాష్ట్ర అధ్యక్షురాలు మ్యాకల సాయిశ్వరీ ఉమెన్ లీడర్షిప్ నేషనల్ అవార్డు 2025 కు ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటి ప్రకటించింది. సోమవారం అవార్డు సెలెక్షన్ కమిటి నేషనల్ చైర్మన్, బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్లోని బహుజన సాహిత్య అకాడమి జాతీయ కార్యాలయములో మ్యాకల సాయిశ్వరీకి అందజేశారు. ఈ సంధర్భంగా నల్లా రాధాకృష్ణ మట్లాడుతూ.ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటిల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి తరపున ప్రతి ఏట ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులకు, రచయితలకు, కవులకు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 5,వ తేదిన ఆంధ్రప్రదేశ్ తిరుపతిలో నిర్వహించే బహుజన సాహిత్య అడాడమి 18,వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు.

# జర్నలిస్ట్ లకు ఇండ్ల కు పట్టాలు ఇవ్వాలి

### ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కు స్థలం కేటాయించాలి





**రాయికల్. పట్టణం. ఆగస్టు 04.( రిపబ్లిక్ న్యూస్)** ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాయికల్ మండల శాఖ రాయికల్ మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని ప్రెస్ మిత్రుల ప్రజల సౌకర్యార్థం జెఎసి ప్రెస్ క్లబ్ భవనానికి భూమి కేటాయించాలని మరియు జర్నలిస్ట్ కాలనీ ఏర్పాటు చెయ్యాలని జిల్లా కలెక్టర్ కు ,జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్ , మాజీ మంత్రి జీవన్ రెడ్డి గార్లకు సోమవారం వినతి పత్రాలు సమర్పించారు.రాయికల్ మండల వ్యాప్తంగా ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా వ్యవహరిస్తూ,ప్రజల సమస్యల పరిష్కారం తోపాటు ప్రభుత్వం చేపట్టి ప్రతి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూనిస్వార్థ సేవ చేస్తున్న వివిధ మీడియా ఛానల్స్, పత్రికల రిపోర్టర్ లకు రాయికల్ పట్టణంలో గతంలో డబుల్ బెడ్ రూమ్ లకు ప్రతిపాదించిన దాదాపు రెండు ఎకరాలకు పైగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని జర్నలిస్ట్ కాలనీకి కేటాయించాలని కోరారు.రాయికల్ మండల వ్యాప్తంగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్ లు మరియు జూనియర్ జర్నలిస్ట్ లను అర్హత ప్రాతిపదికన గుర్తించి వారి పేరున విడి విడిగా భూమి పట్టాలు మంజూరు చేసి అట్టి భూమిలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ప్రత్యేక చొరవతో జర్నలిస్ట్ లకు ఇండ్లు కట్టించి జర్నలిస్ట్ కాలనీ ఏర్పాటు చేయవలసిందిగా కోరగా అందరూ సానుకులంగా స్పందించి తమ వంతుగా నిబంధనలు అనుసరించి కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమమంలో ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కల్లెం శ్రీనివాస్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు చింతకుంట సాయికుమార్ సయ్యద్ రసుల్ మండల అధ్యక్షులు ఇమ్మడి విజయ్ ,మహమ్మద్ షాకీర్ మాలావత్ వెంకటేష్ ,వై కిరణ్ రావు ,తిరుమల శంకరయ్య ,బొమ్మకంటి అనిల్ చెలిమెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి సెంటర్ లో చిన్నారులకు అన్నప్రాసన



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 04 (రిపబ్లిక్ న్యూస్)** తల్లిపాల వారోత్సవాలలో భాగంగా కోరుట్ల పట్టణంలోని 33,వ వార్డు అంగన్వాడి సెంటర్లో 33 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిట్టిమెల్లి రంజిత్ కుమార్ గుప్తా చిటిమెల్లి గౌతమి ఆధ్వర్యంలో సోమవారం ఆడపడుచులకు శ్రీమంతాలు, చిన్న పిల్లలకు అన్నప్రసాన నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కృష్ణారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, సహాయ కార్యదర్శి ఏంబేరి సత్యనారాయణ, రాష్ట్ర ఎఐటియుసి అధ్యక్షురాలు సాయిశ్వరి, సూపర్వైజర్ భారతి, అంగన్వాడి టీచర్ నీలిమ, వార్డు మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

# నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే జరిమానాలు తప్పవు

### -మున్సిపల్ కమిషనర్ రవీందర్






**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 04 (రిపబ్లిక్ న్యూస్)** నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే జరిమానాలు తప్పవని కోరుట్ల మున్సిపల్ కమీషనర్ రవీందర్ హెచ్చరించారు. సోమవారం కోరుట్ల పట్టణంలోని ప్లాస్టిక్ ఏజెన్సీలు, కిరాణా దుకాణాలలో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని సుమారు 21,500/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తి స్థాయిలో నిషేదించాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలని కోరారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తను వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు. లేనిచో చట్ట ప్రకారం జరిమానా విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది, జవాన్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి

### ఎన్ హెచ్ బైపాస్ బాధితుల నిరసన, ఆవేదన





**తాండూరు, ఆగస్టు 4. (రిపబ్లిక్ న్యూస్):** న్యాయమైన పరిహారం అందించిన తర్వాతనే తమ ప్లాట్ల నుంచి రోడ్డు వేయాలని నేషనల్ హైవే బైపాస్ రోడ్డులో ప్లాట్లు కోల్పోతున్న బాధితులు నిరసనతో, ఆవేదన వ్యక్తం చేశారు.తాండూరు సమీపంలో నీ కొడంగల్ రోడ్డు మార్గంలో చేపడుతున్న నేషనల్ హైవే బైపాస్ రోడ్డులో ప్లాట్లు కోల్పోతున్న 7 మంది బాధితులు సోమవారం బైపాస్ రోడ్డు పనులను అడ్డగించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఆవేదనతో మీడియాతో మాట్లాడుతూకొడంగల్ రోడ్డు మార్గంలోని సర్వేనెంబర్ 5, 6 లో సుమారు 2 నుండి 3 వేల గజాల స్థలాన్ని 7 మంది బాధితులు గత కొన్ని రోజుల నుండి తమకు సరైన నష్టపరిహారం ప్రభుత్వం అందించలేదని ఆరోపించారు. తమకు సరియైన న్యాయం చేసిన తర్వాతనే తమ ప్లాట్లు నుండి రోడ్డు పనులు చేపట్టాలని ఇంతకు ముందే జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ మరియు స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వం ఎలాంటి నష్ట పరిహారాన్ని చెల్లించక ముందే తమ ప్లాట్ల నుండి సోమవారం బైపాస్ రోడ్డు పనులు చేపట్టడం పై మండిపడ్డారు. జీవితమంతా కష్టపడి కొనుగోలు చేసుకున్న తమ ప్లాట్లు నుండి తమకు ఎలాంటి నష్టపరిహారాన్ని పునారావసం కల్పించకుండానే రోడ్డు పనులు చేపట్టడం సరైనది కాదని అన్నారు. 2013 సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం నష్టపరిహారంతోపాటు పునారాశం కల్పించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ఎలాంటి ఒక పైసా నష్టపరిహారం ఇవ్వకుండానే తమ ప్లాట్ లో నుండి రోడ్డు పనులు చేపడుతున్నారని, దీనిపై న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే మా ఆవేదనను అర్థం చేసుకొని మాకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాట్ల బాధితులు డాక్టర్ నరేష్, నారాయణ గౌడ్, అజర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

# ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే.. వాటిని అమలు చేయించే బాధ్యత వైసీపీది.

### మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి...





**నంద్యాల ఆగస్టు 4( రిపబ్లిక్ న్యూస్) :**నంద్యాల మండలం లోని కానాల గ్రామంలో బాబు షూరిటీ - మోసం గ్యారంటీ వైఎస్ఆర్సిపి విస్తృత స్థాయి సమావేశం వైసిపి నాయకుడు జగదీశ్వర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ముందుగా గ్రామంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా కు కానాల గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చంత వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు .ఈ కార్యక్రమంలో నంద్యాల ఎంపీపీ శెట్టి ప్రభాకర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు బసవేశ్వరరెడ్డి ,సర్పంచ్ బావమ్మ, ఎంపీటీసీ రంగారావు, వైస్ సర్పంచ్ తిరుపాల్ రెడ్డి, వైసిపి నాయకుడు రత్నబాబు చౌదరి మరియు గ్రామ వార్డు నెంబర్లు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ.. బాబూ ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశామని.. కార్యకర్తలు, నాయకులు వీటిని ఫొటోలు తీసుకుని సోషల్ మీడియాలో విశేషంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు రాష్ట్రంలో ప్రజలందరికీ బాబు ష్యూరిటీ.. సూపర్ సిక్స్ అంటూ సంతకాలు పెట్టి.. వాటిపై చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఫొటోలు ముద్రించి పంపిణీ చేశారని, వాటిని ఇప్పుడు మేము బయటకు తీసి ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ మోసం చేశారని విమర్శించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 30వేల మంది మహిళలు మాయం అయ్యారని పేర్కొన్నారని అయితే వారు ఎక్కడికి పోయారో, వారి ఆచూకి తెలిస్తే చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గంజాయి ఉందని నాడు ఆరోపించారని ఎక్కడా దొరకలేదని అయితే నేడు గంజాయి ఎక్కడ ఉందో చెప్పాలన్నారు. సీజ్ ద షిప్ అంటూ హుకుం జారీ చేసి హడావిడిచేసి రేషన్ బియ్యాన్ని పట్టుకున్నాని చెబుతున్న పవన్ కళ్యాణ్ కు కేంద్ర బీజేపీ వారి ఆదేశాలతో పట్టుకున్న రేషన్ బియ్యం ఊసులేదని, వాటిని కనుమరుగు చేశారని అన్నారు. అపద్దపు ఆరోపణలు, చేస్తూ అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించేందుకు చేస్తున్న డిప్యూటీ సీఎం వ్యవహారాన్ని ప్రజలు గమనించాలని కోరారు.
కూటమి ప్రభుత్వ నిర్ణయాల వల్ల అన్ని వర్గాల ప్రజలకు నష్టం వాటిల్లిందని ఆరోపించారు. ప్రభుత్వం ఇస్తామన్న హామీలు... నెరవేర్చకపోవడంపై విస్తృత ప్రచారం చేయాలన్నారు.

# అన్నదాతలను ఆదుకోండి.... పంటసాగుకు సరిపడా ఎరువులను అందించండి..

### మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష...

**నంద్యాల ఆగస్టు 4( రిపబ్లిక్ న్యూస్) :**
కూటమి ప్రభుత్వం ఖరీఫ్ సీజన్లో పంటసాగుకు సరిపడా ఎరువులను అందించి అన్నదాతలను ఆదుకోవాలని రాజకీయాలపైన, ప్రత్యర్థి నేతలపైన దృష్టిపెట్టడం సరికాదని, రైతులపైన దృష్టిసారించాలని, వారి కష్టాలను, సమస్యలను తీర్చాలని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో నియోజకవర్గంలో ఎరువుల పంపిణీలో జరుగుతున్న అవకతవకలపై, తద్వారా రైతన్నలు పడుతున్న ఇబ్బందులపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, రాష్ట్ర మాజీ మార్క్ఫెడ్ చైర్మన్ పీపీ నాగి రెడ్డి, గోస్పాడు మండలం సొసైటీ మాజీ చైర్మన్ రామసుబ్బా రెడ్డి, ఎం కృష్ణాపురం సర్పంచ్ కోటి రెడ్డి, శీలం శివనాగి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, రాష్ట్ర మాజీ మార్క్ఫెడ్ చైర్మన్ పి పి నాగి రెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాలపై నిర్లక్ష్యం వహిస్తున్నాడని, ఖరీఫ్ సీజన్ లో పంటల సాగుకు సిద్ధం అయిన రైతన్నలకు సంవృద్ధిగా సాగునీరు అందించలేకపోతున్నారని, అలాగే ఎరువులను సరిపడా పంపిణీ చేయలేక రైతన్నలను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు. 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే కష్టాలు తీరుస్తాడని గంపెడాశతో ఉన్న రైతులను కష్టాల్లోకి నెట్టాడని గతంలో రైతులపై బుల్లెట్ల వర్షం కురిపించాడని అన్నారు. అన్నదాత సుఖీభవ అంటూ మాటలవరకే పరిమితం అయ్యాడని, అధికారంలోకి వచ్చి



సంవత్సరం మూడు నెలలు కావస్తున్నా రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు కష్టాలు, నష్టాలు, క్షామం తాండవిస్తోదని విమర్శించారు. సకాలంలో వర్షాలు కురిసినా ఎరువుల లభ్యత ఉన్నాకూడా రైతులకు యూరియా పంపిణీ అరకొరగా అందిస్తు రైతన్నలను కన్నీరు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. నంద్యాల నియోజకవర్తలోని గోస్పాడు, నంద్యాల మండలాలలో రైతులకు అందిచాల్సిన యూరియా ఎరువుల పంపిణీలో టీడీపీ నాయకులు జోక్యంతో రైతులకు అందాల్సిన ఎరువులు టీడీపీ నాయకుల డోడౌన్లకు తరలిపోతున్నాయని, అధికారులు చేయాల్సిన పనులను కూటమి నేతలు చేస్తూ తను పార్టీకి చెందిన వారికి మాత్రమే ఎరువులు అందేలా చూస్తున్నారని ఆరోపించారు. గోస్పాడు మండలం సాంబవరం గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ దూదేకుల వెంకటరమణ టీడీపీకి చెందిన రైతులకు మాత్రమే ఎరువులను పంపిణీ చేశాడని, ఎరువుల పంపిణీ విషయంలో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రమేయం ఏమిటని ప్రశ్నించారు. జూలేపల్లి గ్రామంలో పెద్ద సుబ్బా రెడ్డి, రెడ్డి రవి అనే టీడీపీ నాయకులు ఎరువుల పంపిణీ విషయంలో జోక్యం చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లెల గ్రామంలో రైతులకు అందించాల్సిన ఎరువులను లారీ నుండి అక్కడికక్కడే చంద్రశేఖరరెడ్డి అనే టీడీపీ నేత తరలించడం జరిగిందని, అలాగే నెహ్రూనగర్ లో వెలుగొండా రెడ్డి, రమణా రెడ్డి అనే టీడీపీ నేతలు ఎరువుల పంపిణీలో జోక్యం చేసుకున్నారని చాబోలు గ్రామంలో రెండు లారీల ఎరువుల లోడ్ వస్తే టీడీపీకి చెందిన ఇద్దరు నేతలు జోజి రెడ్డి, జయ చంద్రా రెడ్డిలు చెరో లారీ లోడ్ ను అక్కడి నుండి తరలించారని ఇది అంతా ఎరువుల పంపిణీలో కూటమి నేతల నిర్వాహకం అని తెలిపారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి కుర్చీలో కూడా టీడీపీ నాయకులు కూర్చోవడం జరుగుతుందని అన్నారు. రైతులకు అందాల్సిన ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలిపోతున్నాయని, కృత్రిమ ఎరువుల కొరతను సృష్టిస్తున్నారని అన్నారు. రైతులకు భరోసా ఉండదు.. ఉండబోదని సాక్షాత్తు సీఎం చంద్రబాబు నాఖ్యలు చేయడంలో నిజం దాగి ఉందని, నేడు నిజంగానే రైతులకు అన్యాయం చేస్తున్నాడని విమర్శించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వార 20వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా రెండవ సంవత్సరం అన్నదాత సుఖీభవ పథకం ద్వార కేవలం 5వేల రూపాయలు రైతన్నలకు అందించి గొప్పలు చెప్పుకుంటున్నారని ఆరోపించారు. షరతులు లేకుండా పథకాలు ఇస్తామని ఇచ్చిన హామీలు ఎక్కడికి పోయాయని ఎద్దేవా చేశారు. నేడు రైతులు యూరియా కొరతతో, సబ్సిడీ లేక, పంట దిగుబడులకు ధరల స్థిరీకరణ లేక అన్నదాతలు అనేక ఇబ్బందులు వడుతున్నారని, రైతుల సమస్యలను, కష్టాలను సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి తీర్చాలని, రైతన్నలకు మంచి చేసేందుకు దేవుడు సీఎం చంద్రబాబు నాయుడికి మంచి మనస్సు ప్రసాదించాలని వేడుకున్నారు.

## పెచెరువు చెంచుగూడెంలో నివసిస్తున్న చెంచులకు సాగు చేసుకుంటున్నా భూములకు పట్టాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పణ




**ఆత్మకూరు జూలై 4 రిపబ్లిక్ న్యూస్:-** ఆత్మకూరు మండలంలోని, పెచ్చెరువు చెంచుగూడెంలో నివసిస్తున్న చెంచులకు వారు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు మంజూరు చేయాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు

ఈ సందర్భంగా ఆత్మకూరు ఆర్డీవో ఆఫీసు నందు పిజిఆర్ఎస్ లో చెంచులతో కలిసి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గనియ కి వినతి పత్రం సమర్పిస్తూ ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ఆత్మకూరు మండలం పెచ్చెరువు చెంచుగూడెం లో నివసిస్తున్న చెంచులు వారి అవ్వ తాతలు తల్లిదండ్రుల నుంచి సాగు చేసుకున్న భూములకు పట్టాలు మంజూరు చేయాలని అలాగే పట్టాలు ఇచ్చిన భూములకు సాగు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ చెంచులపై వివక్షత చూపుతున్నారని ఆయన అన్నారు.వారికి ఇంటి నివాస పత్రాలు కూడా మంజూరు చేయాలని ఐటిడి అధికారులు చెంచు గూడాలను సందర్శించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన అన్నారు.ప్రభుత్వం నుండి వచ్చే ప్రభుత్వ పథకాలు వారికి అందకుండా వారిని మోసం చేస్తున్నారని సర్లే బ్రో మండిపడ్డారు. వీటి పై సమగ్ర విచారణ జరిపి ఐ టి డి ఎ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు వెల్పుల.విజయ్ పేచ్చెరువు చెంచులు దాదాపుగా వందమంది పాల్గొన్నారు.

## పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 97 ఫిర్యాదులు

### విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం

### ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి - జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా






**నంద్యాల క్రైం, ఆగస్టు 4, (రిపబ్లిక్ న్యూస్):**
పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 97 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

**ఫిర్యాదులలో కొన్ని**

ఆళ్లగడ్డ మండలం కోటకందుకూరు గ్రామంలో ప్రభుత్వం వారు నాకు మంజూరు చేసిన భూమిలో గత 20 సంవత్సరాల నుండి అనుభవంలో ఉన్నాను కానీ ఇప్పుడు ఇదే గ్రామానికి చెందిన దావీదు అను అతను ఈ పొలం నాది అని దౌర్జన్యంగా నా పొలం దున్ని నష్టపరిచినాడని నాకు న్యాయం న్యాయం చేయండని కోటకందుకూరు గ్రామానికి చెందిన విజయకృష్ణుడు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. నంద్యాల టౌన్ నందమూరి నగర్ కు చెందిన రాముడు అనే వ్యక్తి నా కూతురికి ఉద్యోగం ఇప్పిస్తానని 2,33,000/- రూపాయలు తీసుకొని 1,40,000/- రెండు సంవత్సరాల తర్వాత తిరిగి ఇచ్చాడు.మిగిలిన డబ్బులు ఇవ్వమని అడగగా ఇవ్వకుండా నన్ను బెదిరిస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండని తిమ్మాపురం గ్రామానికి చెందిన గోపాల్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వార్త ఆఫీస్ దగ్గర కర్నూల్ టౌన్ నందు నివాసం ఉంటున్న వి. లక్ష్మీదేవి అను వ్యక్తి దగ్గర రెండు లక్షలు కు చీటీ వేసినాను. చీటీ పూర్తయి సుమారు ఎనిమిది నెలల కావస్తున్న డబ్బులు ఇవ్వకుండా బెదిరిస్తుందని నాకు న్యాయం చేయండని బేతంచెర్ల మండలం కొలుములపల్లి గ్రామానికి చెందిన సురేంద్రబాబు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఆళ్లగడ్డకు చెందిన రామోజీరావు అను వ్యక్తి నాకు హౌసింగ్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి నా వద్ద నుండి 5,50,000/-రూపాయలు డబ్బులు తీసుకొని ఒక అపాయింట్మెంట్ ఇచ్చినాడు. అది తీసుకొని హౌసింగ్ డిపార్ట్మెంట్ వద్దకు వెళ్లగా ఇది నకిలీదని హౌసింగ్ డిపార్ట్మెంట్ వారు చెప్పడం జరిగింది. నా వద్ద డబ్బులు తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా నన్ను మోసం చేసిన రామోజీరావు పై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండని దొర్నిపాడు మండలం చాకరాజువేముల గ్రామానికి చెందిన నాగరాజు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

## బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ఫయాజ్

### - అభినందించి సత్కరించిన నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్
### - క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన క్రీడలలో విజయానికి దోహదపడతాయి: డాక్టర్ రవి కృష్ణ




బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన ఫయాజ్ ను సత్కరిస్తున్న నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, లీగల్ అడ్వైజర్ అలీ హుస్సేన్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు,నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు.

**నంద్యాల ఆగస్టు 4 (రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఫయాజ్ ఇటీవల విశాఖపట్నంలో జరిగిన ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ ఎన్నికలలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం నంద్యాల మధుమణి ఆసుపత్రి సమావేశ భవనంలో, జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ అలీ హుస్సేన్ నిర్వహణలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ఫయాజ్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ, నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఏర్పడిన తర్వాత జిల్లాలో బాక్సింగ్ అభివృద్ధికి కృషి చేసిన ఫయాజ్ బాక్సింగ్ రాష్ట్ర సంఘం కార్యవర్గానికి ఎన్నిక కావడం అభినందించదగ్గ విషయం అన్నారు. నంద్యాలలో బాక్సింగ్ అభివృద్ధికి శిక్షణ శిబిరాలు నిర్వహించడానికి సహకరిస్తామన్నారు. క్రీడాకారులు మంచి కోచ్ శిక్షణలో క్రమశిక్షణతో, అంకితభావంతో నిరంతర సాధన ద్వారా విజయాలు సాధించవచ్చున్నారు. లీగల్ అడ్వైజర్ అలీ హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి టోర్నమెంట్లు నంద్యాలలో నిర్వహిస్తామన్నారు.
ఫయాజ్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నిక కావడానికి సహకరించిన ద్రోణాచార్య అవార్డు గ్రహీత, రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లకు ధన్యవాదాలు తెలిపారు. నంద్యాల జిల్లా నుండి రాష్ట్ర జాతీయ బాక్సింగ్ క్రీడాకారులను తయారు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ అలీ హుస్సేన్, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, నంద్యాల బాక్సింగ్ ఇంచార్జ్ సర్దార్, బనగానపల్లె బాక్సింగ్ కోచ్ లు చంద్ర మహబూబ్ బాషా, ఆత్మకూరు ఇంచార్జ్ ఉపేంద్ర, అసోసియేషన్ సభ్యులు మద్దిలేటి, ప్రసాద్ ,జస్వంత్, షా నవాజ్, క్రీడాకారులు పాల్గొన్నారు

## కొత్తూరు సుబ్బరాయనికి 1 లక్ష 50 వేలు విరాళం..!

### ఆలయ ఈవో యం.రామక్రిష్ణ



**పాణ్యం ప్రతినిధి ఆగస్టు,4,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
మండలంలోని ఎస్. కొత్తూరుప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయమునకు భక్తులు ఒక లక్షా యాభై వేలు విరాళంగా ఇచ్చినట్లు ఈవో యం.రామక్రిష్ణ సోమవారం తెలిపారు. ఆళ్లగడ్డ పట్టణము కు చెందిన ఏ.నాగప్రసాదు వారి కుటుంబ సభ్యుల పేరున అన్నదానం నిర్వహించుట నిమిత్తం ఒక లక్ష రూపాయలు, కర్నూలు జిల్లా ఆదోని పట్టణముకు చెందిన కమలాపురం వెంకటేష్ కుమారుడు కె.అవినాష్ వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి నిమిత్తం 50 వేల రూపాయలు విరాళంగా సమర్పించారు. ఈ సందర్భంగా దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదము వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి, సురేష్ శర్మ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు మరియు దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలి

### జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్




**నంద్యాల, ఆగస్టు 4 (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అందిన దరఖాస్తులను బాధ్యతాయుతంగా.. అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ అధికారులను ఆదేశించారు. నంద్యాల కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు హాలులో... సోమవారం జేసీ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారునికి నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. పెండింగ్, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలన్నారు. అనంతరం డిఆర్ఓ రాము నాయక్ తో కలిసి జేసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఇందులో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం రేషన్ కార్డులు ఇంటి పట్టాల మంజూరు పెన్షన్ మంజూరు తదితర సమస్యలపై దాదాపు 289 విన్నతులను సమర్పించారు. వీటన్నిటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జెసి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ ద్వారా చిన్నారులకు పరిపూర్ణ ఆరోగ్యం



**నంద్యాల/ఆత్మకూరు, ఆగస్టు, 04( రిపబ్లిక్ న్యూస్):-**
నులిపురుగుల నివారణ కోసం చిన్నారులకు ఇచ్చే ఒక్క అల్బెండజోల్ మాత్ర వారికి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు తోడ్పడుతుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా వైద్య, అనుబంధ శాఖ అధికారులను ఆదేశించారు.
సోమవారం ఆత్మకూరు డివిజన్ కేంద్రంలోని నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా నులిపురుగుల నివారణకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 12వ తేదీన జాతీయ నులిపురుగుల దినోత్సవం నిర్వహించడం జరుగతుందన్నారు. ఇందులో భాగంగా ఈ మాత్రలను అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు (ప్రభుత్వ మరియు ప్రైవేటు), జూనియర్ కళాశాలు, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న చిన్నారులు, విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలు (అల్బెండజోల్) అందజేయాలన్నారు. 1సం. నుండి 2సం.లు ఉన్న చిన్నారులకు భోజనం తరువాత అల్బెండజోల్ సగం మాత్ర, 3సం.ల నుండి 19సం.ల విద్యార్థులకు అల్బెండజోల్ ఒక మాత్ర భోజనం అనంతరం అందజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్య అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ నులి పురుగుల వల్ల ఆహారం జీర్ణం కాకపోవడం, రక్తహీనత తదితర అనారోగ్య రుగ్మతలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ మాత్రలను తీసుకోవడం వల్ల రక్తహీనతను నిర్మూలించడంతో పాటు పోషకాహార ద్వారా వ్యాధినిరోధక శక్తిని మెరుగుపడుతుందని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ముఖ్యంగా ఈ నులిపురుగులు అపరిశుభ్రమైన ఆహారం, కలుషితమైన నీరు తీసుకోవడం వల్ల నులి పురుగులు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. ఒకవేళ ఆగస్టు 12వ తేది పొరపాటున సదరు మాత్రలు తీసుకొని వారికి మరల ఆగస్టు 20వ తేదిన మాప్-అప్ కార్యక్రమం ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. జ్వరం ఉన్నపుడు ఈ మాత్రలను తీసుకోకూడదన్నారు. మండల కేంద్రాలకు పంపిణీ చేసిన అల్బెండజోల్ మాత్రలను ఎంపిడిఓల ఆధ్వర్యంలో అన్ని పాఠశాలకు, పిహెచ్సి కేంద్రాలకు అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.
కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, ఆత్మకూరు తహశీల్దార్ రత్న రాధిక, మండల స్థాయి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



**నంద్యాల/ఆత్మకూరు, ఆగస్టు, 04( రిపబ్లిక్ న్యూస్):-**
ప్రకృతి సేద్యం ద్వారా పండించే పంటల తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.సోమవారం ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయ ఆవరణంలో ఘన జీవామృతం ద్వారా ఉత్పత్తి చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ఎటువంటి రసాయనాలను, పురుగుమందులు ఉపయోగించకుండా భూమిని, నీటిని సంరక్షిస్తూ, పర్యావరణానికి హాని చేయని ప్రకృతి వ్యవసాయం ద్వారా పంట ఉత్పత్తులను పండించడం ద్వారా ఆరోగ్యం, పర్యావరణ వ్యవస్థ మెరుగు పడుతుందన్నారు. వీటి పెంపకం ద్వారా ఎరువులు, పురుగుమందులపై పెట్టే ఖర్చు తగ్గుతుందన్నారు. అంతేకాకుండా నేల ఆరోగ్యం మెరుగుపడి, అధిక దిగుబడి వస్తుందన్నారు. వీటి పెంపకానికి నీటి వినియోగం తక్కువగా ఉపయోగించడం ద్వారా నీటి వనరులు సంరక్షించబడతాయన్నారు. ఈ రసాయనాలు లేని పంటలు, మెరుగైన ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందన్నారు.అదే విధంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాను ప్లాస్టిక్ రహితంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. అందుకు కూరగాయలు విక్రయించే విక్రయ దారులు ప్లాస్టిక్ కవర్లను వినియోగించకుండా ఇతర ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ నివారించడానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. అంతేకాకుండా ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నెలరోజులపాటు సమయం ఇచ్చిందన్నారు. గడువు ముగిసిన తర్వాత కూడా ప్లాస్టిక్ ను వినియోగిస్తే జరిమానా విధించే అవకాశం ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం ప్రకృతి వ్యవసాయం ద్వారా ఉత్పత్తి చేసిన కూరగాయలు, ఘన జీవామృతాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా రూ.200/- చెల్లించి కొనుగోలు చేశారు.జిల్లా కలెక్టర్ వెంట ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, ఆత్మకూరు తహశీల్దార్ రత్న రాధిక తదితరులు ఉన్నారు

## విద్యుత్ స్తంభాలు సరే... కనెక్షన్ ఏది..?

### దళిత కాలనీ సమస్యను పట్టించుకోని అధికారులు అని జిల్లా కలెక్టర్కు వినతి పత్రం సమర్పించిన మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కె.అంకన్న

**పాములపాడు ఆగస్టు-4 రిపబ్లిక్ న్యూస్:**నంద్యాల జిల్లా, నందికొట్కూరు తాలూకా, పాములపాడు మండల కేంద్రలోని, ఒక దళిత వాడలో చాలా రోజుల నుండీ ఉండే సమస్య ఒక దళిత వాడలో విద్యుత్ స్తంభాలు లేక చాలా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామనీ జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియాకు మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలపండి అంకన్న వినతి పత్రం సమర్పించడం జరిగింది.అది మాలా మహానాడు అధ్యక్షుడు అయిన నేను ఈ సమస్య చూసాను అందుకు ఎన్నో సార్లు ప్రజా వేదికలో ఎన్ని అర్జీలు ఇచ్చిన పట్టించుకోలేదు.విద్యుత్ అధికారులు స్తంభాలు వేశారు కానీ కరెంట్ తీగల ద్వారా కనెక్షన్ ఇవ్వడం మర్చిపోయారు.ఎన్ని సార్లు అడిగిన పట్టించుకోలేదు.ఈరోజు ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల వేదిక ,ప్రజా వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ రాజకుమారి గనియ హాజరయ్యారు. ఈ విద్యుత్ స్తంభాలు కరెంట్ కనెక్షన్ గురించి కలెక్టర్ రాజకుమారి మేడంకి వివరించి చెప్పగా ఆమె సానుకూలంగా స్పందించి నేను నీకు కరెంట్ కనెక్షన్ ఇప్పిస్తానని భయపడవద్దు అన్నారు. ఒక దళిత వాడలో ఇలా విద్యుత్ స్తంభాలు వేసి తీగల ద్వారా కనెక్షన్ ఇవ్వకుండా ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు. అని మీటింగ్ హాలులో విద్యుత్ అధికారులను ఏ ఈ కోరగా మీటింగ్ కి ఏ ఈ హాజరు కాలేదు అని సమాధానమిచ్చారు. మీరు కోరిన విధంగా మీ గ్రామంలో కరెంట్ కనెక్షన్ ఇప్పించే బాధ్యత నాది అని కలెక్టర్ మేడం హామీ ఇవ్వడం జరిగింది. కలెక్టర్ మేడం హాలులో ఆత్మకూరు, పాములపాడు కు సంబంధించి విద్యుత్ ఏఈ నీ అడుగగా కలెక్టర్ మేడం కి విద్యుత్ ఏ ఈ హాజరు కాలేదు అని చెప్పారు.ఈ సమస్య కోసం రాకూడదు. అని గట్టి నమ్మకం ఇవ్వడం జరిగింది. ఇంకా విద్యుత్ అధికారులు ఈ సమస్యను పునరావృతం కాకుండా చేస్తారో లేక విద్యుత్ స్తంభాలు వేసి కనెక్షన్ ఇస్తారో,లేకపోతే చీకటి రోజుల లాగానే ఉంచుతారో వేచి చూడాలి. అని కలబండి అంకన్న ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



**మంచిర్యాల ఆగస్టు 04. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :** మంచిర్యాల జిల్లా లోని భీమారం మండల కేంద్రంలో, సోమవారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేసిన సీనియర్ జర్నలిస్టు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, ల చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నెరువట్ల, రాజలింగం అధ్యక్షతన జరిగిన సమావేశంలో, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. భీమారం మండల ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ అధ్యక్షులు మంతెన సమ్మయ్య, ఉపాధ్యక్షులు ఆవిడపు సురేష్, ఉపాధ్యక్షులు గాలిపెల్లి నాగభూషణ్, ప్రధాన కార్యదర్శి దుర్గం తిరుపతి, ప్రచార కార్యదర్శి కుమ్రే సాగర్‌సహాయ కార్యదర్శి దాసరి నరేందర్, కోశాధికారి పోతం సమ్మయ్య, ధరవత్ శంకర్ లు కార్యవర్గం సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్బంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షులు మంతెన సమ్మయ్య మాట్లాడుతూ.. జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకుల దిశా నిర్దేశంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం, మండలంలోని పలు గ్రామాలలో, పూర్తిస్థాయిలో మండల కమిటీ సభ్యులము నిర్మాణం కోసం కృషి చేయడం జరుగుతుందని, అధ్యక్షులు గా బాధ్యతలు అప్పగించినందులకు ప్రతి ఒకరికి ప్రత్యేక జై భీమ్ లు తెలిజేస్తూ, ధన్యవాదములు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం



మంచిర్యాల జిల్లా కో కన్వీనర్లు, ఆసంపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కొల్లూరి రవికుమార్, పానుగంటి రాజలింగు, సింగరేణి ఎస్ సి, ఎస్ ఎస్టీ ఏంప్లాయిస్, జాడి నరేష్, మద్దెల నరసింహులు జిల్లా నాయకులు, యువకులు, ఆటో, ట్రాలీడ్రైవర్ లు తదితరులు పాల్గొన్నారు. నూతనంగా నియమితులైన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, కమిటీకి, జాతీయ, రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్ట్ 04( రిపబ్లిక్ న్యూస్ )**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం లో అధికారులు స్వీకరించిన దరఖాస్తులకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, ఆర్డీఓలతో తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు, వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి జిల్లా కేంద్రానికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చి, దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలన చేసి సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 43 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓలు మధుసూధన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, డిఆర్డివో రఘు వరన్, డిపివో మధన్ మోహన్, వివిధ జిల్లా అధికారులు, తహసిల్దార్ లు, కలెక్టరేట్ కార్యాలయ పర్య వేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రైతులకు నీళ్ళు ఇవ్వకుండా పైశాచిక ఆనందం పొందుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం

**డాక్టర్ రాజా రమేష్ బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్**





**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 04. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :** మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, చెన్నూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ ఆదేశాల మేరకు, డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో, మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ నాయకత్వంలో, మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధు సారధ్యంలో నిర్వహించిన, చలో కన్నెపల్లి పంప్ హౌస్ కార్యక్రమంకు చెన్నూర్ నియోజకవర్గం నుండి సుమారు 50 మంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్బంగా రాజా రమేష్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ మీద కోపంతో, కెసిఆర్ మీద ద్వేషంతో కేసీఆర్ రైతులు బాగుండాలని ముందుచూపుతో యుద్ధ ప్రాతిపదికగా కట్టిన కాలేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ బ్యారేజ్ లో ఒక పిల్లర్ కుంగి పోతే, ప్రాజెక్ట్ మొత్తం కొట్టుకుపోయింది, అని దృశప్రచారం చేస్తూ కేసీఆర్ ని బీఆర్ఎస్ పార్టీని బద్నాం చేయాలని ఒకే ఒక లక్ష్యంతో రాష్ట్రంలో వందల రైతుల ఆత్మహత్యలకు కారణమైన సంగతి కూడ మర్చిపోయి సైకో లాగా ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటం చాలా దురదృష్టకరం, బాధాకరం అని డాక్టర్ రాజ రమేష్ అన్నారు. లక్ష్మీ (కన్నెపల్లి) పంప్ హౌస్ నిండా నీళ్లు నిలువ ఉంటే పంప్ హౌస్ ఎందుకు ఆన్ చేయడం లేదని ఇటు ప్రభుత్వాన్ని అటు అధికారులని ప్రశ్నించారు.మెయిన్ గేట్ ముందు బైటాయించి నిరసన తెలిపారు. రాజకీయాలకు అతీతంగా రైతులను కాపాడే బాధ్యత ప్రతి ఒక్క రాజకీయ నాయకుడు పైన ఉందని, ఆది ప్రతి ఒక్క పార్టీ బాధ్యత అని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ మీద, కెసిఆర్ మీద కోపం ఉంటే పార్టీ తో కొట్లాడాలి లేదా నాయకులతో కొట్లాడాలి కానీ రైతులకు అన్యాయం చేయడం ఎక్కడి సంప్రదాయం అని అన్నారు. ఇంకా ఎంతమంది రైతులని బలి కొనాలని చూస్తున్నారని, ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. పది రోజుల్లో కన్నెపల్లి పంప్ హౌస్ లోని పంపులను ఆన్ చేసి రైతులకు నీళ్లు అందించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారులు తీసుకోవాలని లేదంటే బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన రైతులతో కలిసి కన్నెపల్లి పంప్ హౌస్ కు వచ్చి ఖచ్చితంగా పంపులను ఆన్ చేసి రైతులకు నీళు ్ళ ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ మంత్రి బాపు, మాజీ జడ్పీటీసీ మోతె తిరుపతి, ప్యాక్స్ చైర్మన్ సాంబాగౌడ్, మాజీ కౌన్సిలర్లు రెవెల్లి మహేష్, అనిల్, బిఆర్ఎస్ పార్టీ జైపూర్ సీనియర్ నాయకులు మేడి తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సురేష్ రెడ్డి, భారతి, నాయబ్, ఏలేశ్వరం చారి, జడల మల్లేష్, అసంపల్లి సంపత్, ప్రశాంత్ రెడ్డి, శీను చంద్రకిరణ్, రామిడి లక్ష్మీకాంత్, తిరుపతి సురేష్, వెంకటేష్, తదితరులు పాలుగోన్నారు.

# గొల్ల కురుమ సంఘం నియోజకవర్గ మండలపట్టణ స్థాయి అధ్యక్షులుగా ఎన్నికైన వారిని సన్మానించిన నారాయణాఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి , పట్లోళ్ల చంద్రశేకర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు







**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05రిపబ్లిక్ న్యూస్**

నారాయణాఖేడ్ నియోజకవర్గం

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే గారి స్వగృహంలో నేడు గొల్ల కురుమ సంఘం నియోజకవర్గ %dమండల%d%పట్టణ స్థాయి అధ్యక్షులుగా ఎన్నికైన వారిని సన్మానించిన నారాయణాఖేడ్ శసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పట్లోళ్ల చంద్రశేకర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,ఎమ్మెల్యే మాట్లాడుతూ కుర్మ సంఘం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే కురుమ సంఘం సభ్యులకు హామీ ఇచ్చారు, కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దానిని అమలు చేయడం లేదని దాని కొరకు ఢిల్లీలో ధర్నా కార్యక్రమం ముఖ్యమంత్రి గారితో నేను కూడా పాల్గొనడం జరుగుతుందని వారు అన్నారు.అనంతరం కురుమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే గారిని సాలువ పూల మాలతో సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమం లో కురుమ సంఘం పెద్దలు, నూతనంగా ఎన్నికైన కురుమ సంఘం మండల అధ్యక్షులు, తదితర ముఖ్యులు పాల్గొన్నారు.

# ప్రజలకు పోలీస్ శాఖ మరింత చేరువయ్యేలా కృషి

**- గ్రీవెన్స్ డే ద్వారా బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు**
**- జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్**





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్ట్ 04( రిపబ్లిక్ న్యూస్ )**

జగిత్యాల జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ మరింత చేరువయ్యేలా కృషి చేస్తున్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా సోమవారం ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 19 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. బాధితుల సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు

# నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే జరిమానాలు తప్పవు

**మున్సిపల్ కమిషనర్ రవీందర్**





**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 04 (రిపబ్లిక్ న్యూస్)** నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే జరిమానాలు తప్పవని కోరుట్ల మున్సిపల్ కమీషనర్ రవీందర్ హెచ్చరించారు. సోమవారం కోరుట్ల పట్టణంలోని ప్లాస్టిక్ ఏజెన్సీలు, కిరాణా దుకాణాలలో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని సుమారు 21,500/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తి స్థాయిలో నిషేదించాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలని కోరారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తను వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు. లేనిచో చట్ట ప్రకారం జరిమానా విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది, జవాన్ రాజ్ కుమార్ పాల్గొన్నారు

# నిషేధిత గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు

**కోరుట్ల ఎస్సై చిరంజీవి -గంజాయి విక్రయిస్తున్న యువకుడి అరెస్ట్**



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 04 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని వెటర్నరీ కాలేజ్ దగ్గర ఒక వ్యక్తి గంజాయిని అమ్ముతున్నాడనే నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం ఎస్ఐ చిరంజీవి సిబ్బందితో పాటు ఇద్దరు గవర్నమెంట్ పంచుల సమక్షంలో పట్టణంలోని అర్బన్ కాలనీకి చెందిన ఎండి ఫయాజుల్ రెహమాన్ అనే యువకున్ని తీసుకుని విచారించారు. అతని వద్ద సుమారు 05,వేల రూపాయల విలువైన 150 గ్రాములు నిషేధిత గంజాయి, ఒక సెల్ ఫోన్ స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. నిందితుడికి గంజాయి సప్లై చేసిన మరొక వ్యక్తి పరారీలో ఉన్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ భవిష్యత్తులో ఎవరైనా గంజాయి వినియోగించినా గంజాయి, రవాణా చేసినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, పీడీ యాక్ట్ కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.

# మీ ఇంటి కోసం మా పోరాటం

**నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి**






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ గారికి అర్హులైన గత ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు లాటరీ సిస్టం ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం అందించారు.

మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు లాటరీ సిస్టం ద్వారా అర్హులైన నిరుపేదలకు వాటిని కేటాయించామని వారికి వెంటనే వాటిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వారి కోసం బిఆర్ఎస్ పార్టీ ఎటువంటి పోరాటానికైనా సిద్ధమేనని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.






# ప్రభుత్వ వైద్య శిబిరానికి మంచి స్పందన

**ఇదే తరహాలో మండలాల్లో కూడా వైద్య శిబిరాలు నిర్వహిస్తాం. -జిల్లా డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ డా.రవీందర్ యాదవ్**







**తాండూరు ఆగస్ట్ 4 (రిపబ్లిక్ న్యూస్)**
వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ఆదేశాల తో తాండూరు మున్సిపల్ పరిధి ఇందిరానగర్ లోని యూపీహెచ్ సి కేంద్రంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం విజయవంతం అయ్యింది.
సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారి డా.లలితాదేవి సూచనలతో ప్రభుత్వ వైద్య అధికారులు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ డా. రవిందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రంలో కళ్లు, చెవి, గొంతు, ముక్కుతో పాటు మానసిక సమస్యలపై వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ప్రత్యేక వైద్య నిపుణులు హాజరై వైద్య పరీక్షలు నిర్వహించారు.ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శిబిరం కొనసాగింది. ఈ శిబిరం కు రోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు . ఇందులో 108 మందికి చెవి, 152 మందికి కంటి, 11 మంది మానసిక సమస్యలు, మరో 110 మంది పలు రకాల అనారోగ్య సమస్యలతో మొత్తం 380 మందికి పరీక్షలు నిర్వహించినట్లు డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ డా.రవీందర్ యాదవ్ తెలిపారు. ఇందులో 62 మందికి పలు ఆపరేషన్లు అవసరమని గుర్తించడం జరిగిందన్నారు. వారిని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగిందన్నారు.వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా జిల్లాలో మెడికల్ కాలేజీల ఏర్పాటు చేసే క్రమంలో ఈ శిబిరం నిర్వహణ చేశారు



ఈ కార్యక్రమంలో వైద్యులు డా.గిరిధర్, అక్షయ్, అఖిల్ ఖాన్, రాధ, రాజేశ్వరీ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బలాన్పూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలి

**- అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన కొండు బానేష్ సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 04. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**



మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని బలాన్పూర్ గ్రామంలో సుమారు 150 మంది జనాభా కలిగిన ఆదివాసి గిరిజనులు నివసిస్తున్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఆ గ్రామాన్ని ఎవరు పట్టించుకోవడం లేదు, 2002 వరకు ఆ గ్రామంలో పాఠశాల ఉండేది, పాఠశాల భవనము లేకపోవడం వలన ఒక మర్రిచెట్టు క్రింద పాఠాలు నేర్చుకునే వారు. భవనము లేకపోవడం వలన అక్కడ పాఠశాలను మూసివేశారు. అప్పటినుండి ఇప్పటివరకు ఆ గ్రామంలో పాఠశాల, అంగన్వాడి సెంటర్ కూడా లేదు. చదువుకోవాలని ఆసక్తి ఉన్న కొంతమంది పిల్లలు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న రేచిని గ్రామపంచాయతీ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల వెళ్లి చదువుకుంటున్నారు. కొంతమంది విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు పనులకు, పత్తి చేనుకు వెళుతున్నారు. కొంతమంది ఇంటి వద్దనే మరికొందరు గురుకులాల్లో చదువుకుంటున్నారు. 20 మంది విద్యార్థులు ఉన్న పాటశాల లేకపోవడం కనీసం అంగన్వాడి సెంటర్ కూడా లేదు అంటే అధికారులు ప్రజాప్రతినిధులు పని విధానం ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్పందించి ప్రతేక చొరవ తీసుకొని పాఠశాల మంజూరు చేయాలని, తరగతులు ప్రారంభించాలని, వారు కోరారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గంకంగ్టి మండలం మూరు?ంజల్ గ్రామ%శీ% ఆప్తులు మోహన్ రెడ్డి , నూతన గృహప్రవేశం పిట్లం లో పాల్గోని మోహన్ రెడ్డి కీ వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన లిరాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి లి వారితోపాటు ప్రతాప్ రెడ్డి మాజీ సర్పంచ్. జితేందర్ రెడ్డి. మల్లారెడ్డి. గుండు నరేందర్ మాజీ %జ్ఞుఖఎం% చేర్మెన్ .జానీ పటేల్.బీ రాజు. అల్లబాక్షి . తదితరులు పాల్గొన్నారు.ం

## సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారుకు అందజేసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి , మరియు సోదరుడు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర నాయకులు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05రిపబ్లిక్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గంమున్సిపాలిటీ కేంద్రానికి చెందిన 5 వార్డ్ ఆప్తులు కంజాలపూర్ నర్సమ్మ %ష%/0 సాయిలు సీఎంఆర్ఎఫ్ 24000 వెయ్యుల రూపాయల చెక్కును లబ్ధిదారుకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి , మరియు సోదరుడు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర నాయకులు వారితో పాటు వార్డ్ కాంగ్రెస్ నాయకుడు రమేష్ చౌహాన్ మాజీ ఎంపీపీ. ఈశ్వరప్ప. సంజీవ్ పటేల్ మాజీ సర్పంచ్ లు .బీ రాజు. అర్జున్ మాజీ ఎంపీటీసీ.తదితరులు ఉన్నారు.

## శెట్టిపల్లి సర్పంచ్ ఎల్లప్పన్న ఐదు గ్రామాలకు శాశ్వతంగా నీటి పరిష్కారం అనితెలియజేసిన వెంటనే స్పందించి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 4**





శెట్టిపల్లి పంచాయతీ నందు గల ఐదు గ్రామాలలో శాశ్వతంగా నీటి
పరిష్కారం కోసం కొత్తగా బోర్లు వేసి కొత్తగా పంప్ సెట్లు ఏర్పాటు చేసి మంచినీటికి ఎప్పటికీ
సమస్య లేకుండా చేయడం జరిగింది సమస్యను గౌరవ ఎంఎల్సి శ్రీకాంత్ అన్నకు
తెలియజేసిన వెంటనే బోర్లు మరియు బోరు మోటర్లు సాంక్షన్ చేసి శెట్టిపల్లి పంచాయతీ నందు నీటి సమస్య తీర్చినందుకు పంచాయతీ ప్రజలు ఎంతో ఆనందంతో అన్నకు కృతజ్ఞతలు తెలిపారు

## సంగారెడ్డి జిల్లాలో తల్లిపాల వారోత్సవాలు పకడ్బందీగా నిర్వహించాలని డిఆర్ఓ పద్మజ రాణి






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05రిపబ్లిక్ న్యూస్** సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో సంక్షేమ శాఖ అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ అన్ని అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించాలని పేర్కొన్నారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు.సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు

## ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య- ప్రజా సమస్యలపై తక్షణ స్పందన

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 4 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మండలం కొత్త కంచల గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం గ్రామ ప్రజలకు నూతన ఆశలు రేకెత్తించింది. ఈ కార్యక్రమంలో నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కూటమి నేతలతో కలిసి ఇంటింటికీ తిరిగి, ప్రజల సమస్యలను నేరుగా తెలుసు కున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తమ గ్రామంలోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, వారు వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో సంప్రదించి, సమస్య లను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ చొరవతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, సౌమ్య నాయకత్వాన్ని, ప్రజా సమస్యల పట్ల వారి సునిశిత తను కొనియాడారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్న ఏపీ విప్, ఎమ్మెల్యే కొత్త కంచల గ్రామంలో సమస్యలను గ్రామస్థులు సౌమ్య దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యలను ఓపికగా విన్న సౌమ్య, ప్రతి ఇంటి నుంచి సమస్యల వివరాలను సేకరించి, వాటిని వర్గీకరించారు. అనంతరం, సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా సంప్రదించి, కొన్ని సమస్యలకు తక్షణ పరిష్కారం



చూపడంతో పాటు, మిగిలిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేం దుకు ఆదేశాలు జారీ చేశారు.
తక్షణ స్పందనతో ప్రజల్లో ఆనందం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సత్వర స్పందన గ్రామస్థు లను ఆనందంలో ముంచెత్తింది. "ఇంతకు ముందు మా సమస్య లు విన్న వారే లేరని. సౌమ్య స్వయంగా మా ఇళ్లకు వచ్చి, మా సమస్యలను విని, వెంటనే చర్యలు తీసుకోవడం చూస్తే ఆనందంగా ఉంది," అని గ్రామస్థురాలు లక్ష్మి అన్నారు.
సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం – ఒక స్ఫూర్తి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా,



తంగిరాల సౌమ్య ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలను స్వయంగా పరిశీలించడం, కూటమి నేతల సమన్వయంతో ఈ కార్యక్రమం చక్కగా సాగింది. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ, "ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించడమే మా లక్ష్యం. సుపరిపాలన అనేది ప్రజలకు అందుబాటులో ఉండి, వారి గుండెల్లో చోటు సంపాదించడమే," అని పేర్కొన్నారు.

# తల్లిపాలతోనే ఆరోగ్యం

**బిడ్డ మేధస్సు, ఎదుగుదలలో ' ముర్రుపాల' పాత్ర కీలకం**

**ఎం. భువనేశ్వరి, సీనియర్ పీడియాట్రిక్, జి.వి.ఆర్ హాస్పిటల్ ఎం.డి., ఎన్ ఆర్ పేట, కర్నూలు**

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 04 (రిపబ్లిక్ న్యూస్ )**
తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, ఎన్నో పోషకాలు ఉన్న ఈ పాలు పసిపిల్లల్ని చాలా ఆరోగ్య సమస్యల నుంచి రక్షించడంలో తోడ్పడతాయన్నారు సీనియర్ పీడియాట్రిక్, జి.వి.ఆర్. హాస్పిటల్ ఎం.డి. డా. భువనేశ్వరి. అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సోమవారం ఆమె హాస్పిటల్ లో విలేకరులతో మాట్లాడారు. పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు తాగించాలని చెప్పినా.. కొందరు తల్లులు ఏదో కారణం చెబుతూ ఇవ్వడంలేదని, దీని వల్ల బిడ్డ మేధస్సుకు, ఎదుగుదలపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పుట్టిన బిడ్డ తీసుకున్న ఆహారం తేలిగ్గా, సులభంగా జీర్ణం కావడానికి తల్లిపాలే సరైనవని, తల్లిపాల ద్వారానే బిడ్డకు కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, ప్రోటీన్లు, మిటమిన్లు, మినరల్స్, ఐరన్, మెగ్నీషియం, కాల్షియం అందుతాయన్నారు. అంతేకాదు.. వాటిలో ఎలాంటి హానికరమైన సూక్ష్మక్రిములు ఉండవు. కాబట్టి వీటిని తీసుకున్న పిల్లలు సురక్షితంగా, ఆరోగ్యంగా ఎదుగుతారు.

### తల్లికి మంచిదే..

తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డతో పాటు తల్లికి అనేక రకాల ప్రయోజనాలు ఉంటాయి. గర్భస్థ సమయంలో పెరిగిన బరువు తగ్గడం, రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా ఉండడంతో పాటు అనేక రకాల ప్రయోజనాలకు కూడా తల్లి పొందుతుంది. బిడ్డకు ఆరు నెలల వయసొచ్చే వరకు తల్లిపాలే సంపూర్ణ ఆహారం. ఆరు నెలలు దాటిన తర్వాత చాలామంది పిల్లలకు ఘనాహారం ఇవ్వటం ప్రారంభిస్తారు. ఈ క్రమంలో తల్లిపాలు ఇవ్వడం ఆపేస్తుంటారు. దీని ఫలితంగా పిల్లలకు అన్ని రకాల పోషకాలు అందకుండా పోయే అవకాశం ఉంది. కాబట్టి ఆరు నెలలు దాటిన తర్వాత కూడా పిల్లలకు



ఘనాహారంతో పాటు మధ్యమధ్యలో తల్లిపాలు కూడా ఇవ్వడం మంచిది. కనీసం సంవత్సరం వరకైనా వీటిని కొనసాగించడం బిడ్డకే కాదు తల్లికి కూడా ఎంతో శ్రేయస్కరమని జి.వి.ఆర్ హాస్పిటల్ ఎం.డి., సీనియర్ పీడియాట్రిక్ డా. ఎం. భువనేశ్వరి వెల్లడించారు.

# ఇచ్చిన హామీలన్నీ అమలవుతున్నాయి : మంత్రి టి.జి. భరత్

**22వ వార్డులో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో మంత్రి పాల్గొనడంతో ఉత్సాహం**

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 4 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ తెలిపారు. కర్నూలు నగరంలోని 22వ వార్డు అరోరా నగర్‌లో సోమవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.
ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు... మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కో-ఇన్‌చార్జి సయ్యద్ జమీల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.
అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రజలతో మాట్లాడిన మంత్రి... గత ఏడాదిలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. "తల్లికి వందనం డబ్బులు మాతృమూర్తుల ఖాతాల్లో జమ చేశాం. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. అర్హులందరికీ నెల మొదటిరోజే పింఛన్లు అందుతున్నాయి. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాల అమలులో తగ్గుదల లేకుండా కొనసాగిస్తున్నాం. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులోకి వస్తుంది," అని వెల్లడించారు.



ఈ సందర్భంగా 22వ వార్డు ఇన్‌చార్జి శ్రీధర్, కో-ఇన్‌చార్జి సయ్యద్ జమీల, బూత్ ఇన్‌చార్జులు శ్రీనివాసులు, శంకర్, పాల్ గారు రాజా, బాలు తదితరులు మంత్రి వెంట ఉన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.
"ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో విశ్వాసం పెరిగింది. ప్రతీ ఇంటికీ వెళ్తే అభినందనలు వినిపిస్తున్నాయి. ఇలాగే పాలన కొనసాగితే రాష్ట్రం అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుస్తుంది," అని మంత్రి పేర్కొన్నారు.

# చందయ్యపల్లి పంచాయతీ కార్యదర్శిని విధుల్లోకి తీసుకోవాలి.

**- రెండు గ్రామాల్లో విధులు నిర్వహించడం వల్లే తప్పిదం - పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్ట్ 04 ( రిపబ్లిక్ న్యూస్ )**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోతో ఫేస్ రికగ్నైజేశన్ యాప్ లో హాజరు వేసుకున్నారనే ఆరోపణతో జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చందయ్యపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిని ప్రభుత్వం సస్పెండ్ చేసిన విషయం విధితమే. కాగా గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రతినిధులు సోమవారం జిల్లా కేంద్రంలోని మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ సస్పెన్షన్ కు గురైన పంచాయతీ కార్యదర్శి రాజన్న కు అదే మండలంలోని మరో గ్రామ పంచాయతీ సిరికొండకు కూడా ఇన్చార్జి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారని, ఆ సమయంలో చందయ్య పల్లిలో నిర్ణీత సమయం లోగా అటెండెన్స్ వేయాల్సి ఉండగా ఆ గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న సహాయకునికి అటెండెన్స్ వేయమని చెప్పడం వల్ల ఈ పొరపాటు జరిగిందని, ఇది కావాలని చేసిన పొరపాటు కాదని, మొదటి తప్పుగా భావించి పంచాయతీ కార్యదర్శిని విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వానికి సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. జూలై 01, 02 తేదీలలో సిరికొండలో విధుల్లో హాజరైన రాజన్న తన సహాయకుడికి చందయ్యపల్లిలో అటెండెన్స్ వేయమని చెప్పడం వల్ల అతనికి ఫేస్ రికగ్నేషన్ యాప్ పై అవగాహన లేకపోవడంతో పొరపాటున ముఖ్యమంత్రి ఫోటో అప్ లోడ్ అయిందని వివరణ ఇచ్చారు. గత 18 నెలలుగా గ్రామ పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు రాకపోయినప్పటికీ తమ సొంత డబ్బులతో గ్రామ పంచాయతీకి సంబంధించిన అత్యవసర సేవలను అందిస్తున్నామని, గత ఆరు నెలలుగా జీతం కూడా తమకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఖర్చుపెట్టిన బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులు, పని భారం, ఒత్తిడితో పంచాయతీ కార్యదర్శులు ఎన్నో ఇబ్బందులు పడుతూ కూడా 98 శాతం మంది కార్యదర్శులు సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారని, ఎవరో కొంతమంది చేసిన తప్పిదానికి పంచాయతీ కార్యదర్శుల వ్యవస్థను తప్పు పట్టడం సమంజసం కాదన్నారు. గ్రామపంచాయతీ విధులతోపాటు అదనపు పనుల వల్ల కూడా పంచాయతీ కార్యదర్శులు మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా బాధ్యులు శ్రీకాంత్, సతీష్ కుమార్, రాజు, రవి తోపాటు జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ చింతల్ నాగారం లిఫ్ట్ ఇరిగేషన్ ను పరిశీలించిన బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,బాన్సువాడ ఆగస్టు 05రిపబ్లిక్ న్యూస్**
బాన్సువాడ నియోజకవర్గం లోచింతల్ నాగారం లిఫ్ట్ ఇరిగేషన్ చివరి ఆయకట్టు వరకు నీరు అందటం లేదని రైతుల అభ్యర్థన మేరకు చింతల్ నాగారం లిఫ్ట్ ఇరిగేషన్ ను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ చింతల్ నాగారం లిఫ్ట్ ఇరిగేషన్ ను పరిశీలించి పైప్ లైన్ లీకేజీ వలన చివరి ఆయకట్టు వరకు నీరు అందటం లేదని సంబంధిత అధికారులకు,నిర్వాహకులకు పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు తెలియచేశారు .వ్యవసాయానికి సాగునీరు అవసరాల కొరకు మంజీరాలో చెక్ డ్యాం నిర్మించుకున్న సందర్భంగా మంజీరాలో పుష్కలంగా నీరు ఉన్న కానీ పైపు లైను లీకేజీ వలన పంటలకు సాగు నీరు అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి, కావున పైప్ లైన్ లీకేజీలు తొందరగా పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని, అదేవిధంగా వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా నిజాంసాగర్ ఆయకట్టు పరిధిలోని పంటలు నీరు అందక ఎండుతున్న సందర్భంగా రేపు నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి నీరు విడుదల చేసి పంటలను రక్షించాలి అని %జజు% శ్రీనివాస్ గారిని ఆదేశించారు
రేపు ఉదయం నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి మెయిన్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేస్తున్నట్టు %జజు% శ్రీనివాస్ గారు తెలియజేశారు

# రాత్రి బస (పల్లె నిద్ర) కార్యక్రమాలు నిర్వహిస్తున్న కర్నూలు పోలీసులు.







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 4)**
జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామాలలో జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు 6 గ్రామాలలో రాత్రి బస ( పల్లె నిద్ర) కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.
గ్రామస్తులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాల జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.
డబ్బులు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మకూడదని, మహిళలు, బాలబాలికల పై జరిగే నేరాల గురించి , సైబర్ మోసాల బారిన పడకూడదని, అపరిచితుల కాల్స్ మరియు లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు ఎవరికి చెప్పకూడదని, రోడ్డు ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన చేస్తున్నారు.
ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన చేస్తున్నారు.ద్విచక్ర వాహనం నడిపే సమయంలో ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అవగాహన కల్పిస్తున్నారు. వాహనాలు నడిపే సమయంలో మీ పై మీ కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకుని రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు అవగాహన చేస్తున్నారు.
గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకునే భాద్యత పోలీసు అధికారులకు ఉంటుందని, అందుకోసం గ్రామాలలోని ప్రజలు తమ వంతు భాద్యతగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గ్రామాలలోని యువత, ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలియజేస్తున్నారు.
అదేవిధంగా యువత చెడు వ్యాసనాలకు లోను కాకుండా కుటుంబాలకు తోడుగా ఉండాలని తెలియజేస్తున్నారు.
ఈ కార్యక్రమాలలో పోలీసు అధికారులు, గ్రామాలలోని ప్రజలు యువత, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రలలో తల్లిపాల వారోత్సవాలు

**గర్భిణీ స్త్రీలకు సాముహిక శ్రీమంతాలు**





**కోరుట్ల నియోజకవర్గ ప్రతినిధి:**
**ఆగస్టు 4 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని యామపుర్ ,వేములకుర్తి గ్రామల లోఅంగన్వాడీ కేంద్ర అధ్వర్యం లో తల్లిపాల వారోత్సవాలు సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడి టిచర్లు, ఎఎన్ ఎం లు తల్లిపాలపై గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించారు. గర్భిణీగా ఉన్నప్పుడే తల్లిపాల పట్ల అవగాహన కలిగి ఉండలని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, కేవలం ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని, ఆరు నెలల తర్వాత అదనపు ఆహారం మొదలు పెట్టి తల్లి బిడ్డకు కనీసం రెండు సంవత్సరాలు తల్లిపాలు కొనసాగిస్తూ ఆహారం పెట్టాలన్నారు. ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా లాగా పని చేస్తాయని, తల్లిపాలు సులువుగా జీర్ణం అవుతాయి ,తల్లిపాలు తాగడం వలన బిడ్డ ఆరోగ్యంగా సురక్షితంగా ఉంటుందని, డబ్బాపాల వలన ఇన్ఫెక్షన్స్ వస్తాయన్నారు. అందుకనే బిడ్డకు తల్లిపాలు పట్టించాలని అవగాహన కల్పించారు.అనతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమతం చేశారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి టిచర్ లు లోక సరిత,లక్ష్మీ ,నర్సు,ఆరోగ్య అదికారి హెమలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, ఉపాధ్యాయులు మౌనిక, మానస,ఎఎన్ ఎం రామగిరి సుప్రియ,పంచాయతీ కార్యధర్శి నవిన్,ఆశలు రాధ ,మౌనిక గర్భిణి స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లె నూతన సబ్ కలెక్టర్ గా చల్లా కళ్యాణి



**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) ఆగస్టు 04**
అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ బదిలీ అయ్యారు.మదనపల్లె నూతన సబ్ కలెక్టర్ గా చల్లా కళ్యాణి ని నియమిస్తూ ఏపీ చీఫ్ సెక్రటరీ విజయనంద్ సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. మేఘ స్వరూప్ మదనపల్లె సబ్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించి ఏడాది కావస్తోంది. సాధారణ బదిలీలలో భాగంగా సబ్ కలెక్టర్ లను బదిలీ చేస్తూ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేయడంతో మదనపల్లె నూతన సబ్ కలెక్టర్ గా కళ్యాణిని నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు...

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏఐడీఎస్ఓ



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05రిపబ్లిక్ న్యూస్** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐడీఎస్ఓ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి టి. కుమార్ మాట్లాడుతూ– కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయాలని, టాయిలెట్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఖాళీ టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కనక సోమేశ్వర స్వామి వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు.





**కోరుట్ల నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు.4 ( రిపబ్లిక్ న్యూస్)**
ఈ రోజు మల్లాపూర్ శ్రీ కనక సోమేశ్వర స్వామి ఆలయం లో స్వామి వారికి ప్రతేక పూజలు నిర్వహించి దర్శించుకున్న టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు
వారితో పాటు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల రాజు,మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గంధం రాజేశం, మండల ఫిషర్మన్ అధ్యక్షులు రొడ్డ రాజు,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా,మాజీ ఎంపీటీసీ సుదర్శన్,మాజీ ఎంపీటీసీ సింగరపు అశోక్, ఆలయ సంఘం అధ్యక్షుడు సంగ గంగారాజం,మామిడి రాజశేఖర్ రెడ్డి,ఎండి జాఫర్, మసుల చిన్నయ్య,ఇపప్పెల్లి గణేశ్,మిట్టపల్లి మహేష్,గోపిడి నరేష్, సల్ల సునీల్,శంకర్, వేల్పుల దాస్, జిధుల శ్రీలోక్,మహేష్,సమీర్ సర్కార్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ ఖేడ్ పాలిటెక్నిక్ లో స్పాట్ అడ్మిషన్లు : ప్రిన్సిపల్ సౌజన్య



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ లో ఖాళీగా ఉన్న సీట్లకు ఈయన పదవ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సౌజన్య సోమవారం ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ గ్రూపులో సీట్లు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు నేరుగా కళాశాలలో సంప్రదించాలని పేర్కొన్నారు.


# మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి. పరామర్శ



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ మండలం అబ్బెంద గ్రామానికి చెందిన ఎండీ సుకుర్ ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకొని సోమవారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి. వారితోపాటు మాజీ సర్పంచ్ సుదర్శన్ పాటిల్, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది

**’బిజేపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి**



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05రిపబ్లిక్ న్యూస్**పటాన్చెరులో బీజేపీ ఇంటింటి కార్యక్రమం ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఘనంగా ఘనంగా ఆదివారం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా బీజేపీ వివిధ కుటుంబాలను సందర్శించి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను, నెరవేర్చని హామీలను ప్రజల దృష్టికి తీసుకొచ్చారు.

# నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన జువాడి నర్సింగరావు.

**కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి: ఆగస్టు 4 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణంలోని ఎస్సారెస్పీ గార్డెన్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో మెట్పల్లి పట్టణానికి చెందిన 24 వార్డుల రేషన్ కార్డు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జువ్వాడి నర్సింగ్ రావు పంపిణీ చేశారు.

వారు మాట్లాడుతూ..... బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలన చేసి ఏ ఒక్క రేషన్ కార్డు పంపిణీ చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రతి లబ్ధిదారునికి తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకొని ప్రతి ఒక్క లబ్ధిదారులకు రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని అలాగే పాత రేషన్ కార్డుల్లో పిల్లల పేరు లేని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం మార్పులు చేర్పులు చేసిందని మెట్పల్లి



పట్టణం 24 వార్డులలో 2370 నూతన రేషన్ పంపిణీ జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అలాగే మహిళలకు ఉచిత బస్సు గృహజ్యోతి ఇందిరమ్మ ఇల్లు రెండు లక్షల మాఫీ రైతు బంధు కార్యక్రమాలు కొనసాగుతుందని గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా చేసిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు లబ్ధి చేకూర్చే పథకాలు చేస్తుందని బడుగు బలహీన వర్గాల బీసీ రిజర్వేషన్ కొరకు 42 శాతం రిజర్వేషన్ అసెంబ్లీలో తీర్మానం చేసిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జట్టి లింగం సింగిల్ విండో చైర్మన్ కామిరెడ్డి తిరుపతిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అల్లూరి మహేందర్ రెడ్డి,మండలాధ్యక్షుడు అంజిరెడ్డి,పట్టణ యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్,పూదారి నర్సా గౌడ్,రామ్,చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ కాజా అజీమ్,పొట్ట రాజేశ్వర్,మఖీమ్,కొమ్ముల తిరుపతిరెడ్డి,గాజా రాజారెడ్డి బత్తుల లక్ష్మణ్,భరత్,జాకీర్, కొట్టాల రవి,సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రేషన్ కార్డు లబ్ధిదారులు రేషన్ డీలర్లు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు

# గ్రామ కంఠం భూమిని ఆక్రమించిన వారు పాపిశెట్టిపల్లి గ్రామస్తులు



**రిపబ్లిక్ న్యూస్ : ఆగస్టు 4** గుడిపాల మండలం పాపిశెట్టిపల్లి గ్రామస్తులు సోమవారం పిజిఆర్ఎస్ వద్ద కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు, కాంతామి గ్రామానికి చెందిన భూమిని అదే గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించుకుంటున్నాడని. గుడిపాల మండలం పోలిశెట్టిపల్లిలోని కాంతామి గ్రామానికి చెందిన 50 సెంట్ల విలువైన భూమిని అదే గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించుకుంటున్నాడని ఆయన అన్నారు. కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసిన జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య





**జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు 4 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నేడు అమరావతిలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వ కంగా కలిసి నియోజకవర్గానికి సంబంధించిన కీలక సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా, 2023%-%24 వరుసగా వచ్చిన భారీ వర్షాలు, వరదల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న మునేరు నది పాత ఆనకట్ట, మునేరు కాలువలు, కాచవరం కాలువ మరమ్మత్తులపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వరదల ప్రభావం తో సాగునీటి సరఫరా నిలిచి పోవడంతో వేలాది ఎకరాల పంటలు నష్టపోయాయి.

శాసనసభ్యులు ప్రధానంగా కోరిన అంశాలు ఇవే. ఎస్టీఆర్ (%ఫీజు=%) కింద మునేరు కాచవరం కాలువల మరమ్మత్తుల కోసం రూ.3.30 కోట్లు మంజూరు చేయాలని. మునేరు పాత ఆనకట్ట తక్షణ మరమ్మత్తుల కోసం రూ.19.09 కోట్లు మంజూరు చేయాలని. ఖరీఫ్ సీజన్ 2025%-%26లో పంటలకు సాగునీరు అందించేందుకు మునేరు నదిలో తాత్కాలికంగా రింగ్ బండ్లు నిర్మించేందుకు రూ.71.25 లక్షల నిధులు విడుదల చేయాలని. ఆర్థిక శాఖకు తక్షణ ఆదేశాలు జారీ చేయాలని కోరారు. వత్సవాయి మండలంలోని పోలంపల్లి వద్ద ఉన్న 1894 లో నిర్మితమైన మునేరు ఆనకట్ట కింద, వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ మండలాల్లోని సుమారు 25 గ్రామాలకు చెందిన 36,000 ఎకరాల ఆయకట్టు సాగునీటి పై ఆధార పడినది. వరదల కారణంగా పలు చోట్ల గండులు ఏర్పడి, కాలువలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. ఇప్పటికే డిపార్ట్మెంట్ అధికారులు అంచనాలు సిద్ధం చేసి, సంబంధిత శాఖలకు నివేదికలు పంపారు. తక్షణ చర్యలు తీసుకోకపోతే ఖరీఫ్ పంటలకు సాగునీరు అంద కుండా, వేలాది మంది రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి వివరించారు. ఈ అంశాలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ, సమస్యల పరిష్కా రానికి తగిన ఆదేశాలు ఇస్తా మని హామీ ఇచ్చారు. అవసర మైన దశల్లో ఆర్థిక శాఖతో సమన్వయం చేసి, తక్షణ నిధుల మంజూరు కొరకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి స్పందన పట్ల శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయకట్టు రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని రకాలుగా తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో టీడీ జనార్దన్, పొన్నం నర సింహారావు, పొన్నం బాలాజీ, తోట నాగమల్లేశ్వరరావు, విశ్వనాథం, గాదిపర్తి శ్రీను, మౌలేశ్వర రావు, గింజుపల్లి గోపి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి ఏపీఎం ను సన్మానించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది



**కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి : ఆగస్టు 4 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ లో సోమవారం రోజున ఇబ్రహీంపట్నం మండల ఇందిరా క్రాంతి పథం ( ఐకెపి) అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ (ఏపిఎం) ఏ.శంకర్ ను కళాశాలసిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య మాట్లాడుతూ, మహిళా సంఘాల అభ్యున్నతి కోసం శంకర్ చేసిన కృషి ప్రశంసనీయమని,ఇటీవలే కోరుట్ల నుంచి ఇబ్రహీంపట్నం మండలంకు బదిలీపై వెళ్లారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న,కళాశాల అకాడమిక్ కో- ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెచ్ ఓ డి ఏ మనోజ్ కుమార్,అంజయ్య, శ్రీకాంత్,దశరథం లతో పాటు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వితంతువు పెన్షన్లు పంపిణీ కార్యక్రమం



**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) ఆగస్టు 04** రామసముద్రం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నూతనంగా మంజూరైన 115 వితంతువు పెన్షన్లను మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా వారికి అందజేశారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ అర్హులైన వారికి తప్పనిసరిగా పెన్షన్ ఇవ్వాలి అని నిర్ణయించుకుంది.దాన్ని దృష్టిలో పెట్టుకొని, భర్త చనిపోతే భార్యకు పెన్షన్ ఇవ్వాలి అని ప్రభుత్వం నిర్ణయించింది.అందులో భాగంగా ఆగస్టు నుంచి వారందరికీ పెన్షన్ ఇవ్వాలని నిర్ణయించింది.అందువల్ల పెన్షన్ లబ్ధిదారుల్లో ఇప్పుడు కొత్త లబ్ధిదారుల పేర్లు చేరతాయి.గతంలో భర్త మృతి చెందిన తర్వాత వితంతు పెన్షన్లు అందించడం జరిగేది కాదని,అయితే నేడు కూటమి ప్రభుత్వం భర్త చనిపోయిన నెల రోజుల తర్వాత వెంటనే పెన్షన్లు అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో స్టీల్ పాత్రల పంపిణీ

**విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటేలా ఆధునిక సౌకర్యాలు, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సోషల్ వెల్ఫేర్ బాలికల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (%జూబు%) ను సందర్శించిన మంత్రి**



**పెద్దపల్లి (కరీంనగర్) ఆగస్టు 4 (రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కరీంనగర్ జిల్లా అలుగునూరు లోని సోషల్ వెల్ఫేర్ బాలికల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (%జూబు%) ను సందర్శించారు ఆయనతో పాటు సంక్షేమ శాఖ కార్యదర్శి డా. అలగు వర్షిణి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొన్నారు. మంత్రి విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం మరింత మెరుగైన విద్యా మౌలిక సదుపాయాలు, సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు .మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన మొదటి రోజే రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో స్టీల్ ప్లేట్లలో భోజనం వడ్డించాలనే నిర్ణయం తీసుకున్నట్లు ఆయన గుర్తుచేశారు . దాని అమలులో భాగంగా ఈ రోజు అలుగునూరు %జూబు% లో స్టీల్ పాత్రలను పంపిణీ చేశామని అన్నారు.స్టాఫ్‌తో సమావేశమై, బోధన ప్రమాణాలు, విద్యార్థుల ఆరోగ్యం, భోజన నాణ్యత, పరిశుభ్రత వంటి అంశాలపై తగు సూచనలు చేశారు. ఇంకా మూడు నెలల్లో రాష్ట్రంలోని మిగతా అన్ని గురుకుల పాఠశాల లకు కూడా స్టీల్ పాత్రలు పంపిణీ పూర్తి చేస్తామని ఆయన తెలిపారు అదేవిధంగా, విద్యా ప్రమాణాలు, పోషకాహారం విషయంలో ఎటువంటి రాజీపడమని, ప్రతి విద్యార్థి సమానమైన, నాణ్యమైన సౌకర్యాలు పొందేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటేలా ఆధునిక సౌకర్యాలు, నూతన బోధన పద్ధతులు అమలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలతో పాటు అధికారులు అధ్యాపకులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ఏఐసీసీ మీనాక్షి నటరాజన్ తో గిరిజా షెట్కార్ భేటీ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్కు చెందిన టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గిరిజా షెట్కార్ సోమవారం హైదరాబాద్లోని ఏఐసీసీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ను ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారు రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలపై చర్చించుకున్నట్లు గిరిజా షెట్కార్ తెలిపారు. ఇటీవల సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన జనహిత పాదయాత్ర వివరాలను కూడా మీనాక్షి నటరాజన్తో చర్చించినట్లు ఆమె పేర్కొన్నారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బేస్మెంట్ లెవెల్ బిల్లు ఒక్క లక్ష రూపాయల చెక్కును అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి







**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్ర పరిధిలోని రైతు వేదికలో కంగ్టి మండల పరిధిలోని అన్ని గ్రామాలకు సంబంధించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం%ఇ%ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బెస్మెంట్ లెవెల్ వరకు పూర్తి అయిన లబ్ధిదారులకు ఒక్క లక్ష రూపాయల చెక్కును అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ??కంగ్టి మండలంలోనే నూతన రేషన్ కార్డులు మొత్తం 468 మంది లబ్ధిదారులకు మంజూరు అయినది ఆన్లైన్ చేసుకొని ఇంకా మిగిలి ఉన్న లబ్ధిదారులకు కూడా త్వరలోనే మంజూరు అవుతాయని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు

గత 10 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు లేక ఎంతో ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొన్నారని ఏది జరగాలన్నా ఏది కావాలన్నా రేషన్ కార్డు అవసరం ఆరోగ్య శ్రీ కావాలన్నా, ఇన్కమ్ సర్టిఫికెట్ కావాలన్నా విద్యార్థుల విద్య కొరకు రేషన్ కార్డు అవసరం ఉందని ఇట్టి విషయం గమనించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు ప్రజలకు అందిస్తే ఎక్కువ పథకాలు ఇవ్వాల్సి వస్తుందని రేషన్ కార్డులు ఇవ్వలేదని కానీ మా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన రేషన్ కార్డులు అందిస్తున్నాం అని ఎమ్మెల్యే అన్నారు ? ఏ పార్టీ తో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రతి ఒక్క పథకం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఎమ్మెల్యే గారు అన్నారు?పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో భాగంగా ఇండ్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలను బహు పేదలకు అందిస్తున్నాం అని వారు అన్నారు? 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రెండు లక్షల కన్నా తక్కువ ఉన్న రైతులకు రైతు రుణమాఫీ, రైతు భరోసా కింద 9 రోజుల్లోనే 9000 కోట్ల రూపాయల ను రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామని, పేద ప్రజల కోసం నాణ్యమైన సన్నబియ్యాన్ని ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున అందజేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల ఎమ్మార్వో మండలం ఎంపీడీవో ప్రభుత్వం ఉన్నతఅధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఇందిరా మహిళల లబ్ధిదారులు మరియు రేషన్ కార్డు లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

